


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 75, పేజీలు - 08
సోమవారం, ఆగస్టు 18, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD





# రంగులు మారుతున్న రాజకీయాలు

## - మూడు పార్టీల్లో అదే తంతు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాలు అందరికీ ఒక పట్టానా అర్థం కానీ బ్రహ్మ పదార్థం. ఈ రంగంలో రోజు, రోజుకు మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నాటకంలో ఒక ఎపిసోడ్ ముగిసిందనుకునే లోపు మరో ఎపిసోడ్ కు తెర లేవడం జరుగుతూనే ఉంది. అలాగే అన్ని పార్టీల్లో ఒకేవిధమైన సమస్య పొడసూపడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వీటిలో కొన్నిటికి నాయకులు కారణమైతే, మరికొన్ని పరిస్థితులు కారణమవుతాయి. పరిస్థితులు ఎప్పుడూ ఏ విధంగా మార్పులు చెందుతాయో అర్థం కానీ పరిస్థితి.

### - అప్పుడు.. ఇప్పుడు..

గడిచిన ఏడాది కాలంలో పరిస్థితి వేరు. ఈ నెల రోజుల్లో మారిన సమీకరణాలు వేరు. ఒక్కో ఇష్యూ తెరమీదకు వచ్చి అట్టే మాయమైపోతున్న తీరు పరికిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఎంత త్వరగా మార్పులు సంభవిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ను ఏవిధంగా ముప్పుతిప్పలు పెడదామని చేసిన ప్రయత్నాలు వారికే చుట్టుకొని, చివరికి వారి సమస్యలు వారే పరిష్కరించుకునేందుకే తలప్రాణం తోకకు వచ్చినట్లయింది. పదేళ్లు పాలించిన ప్రభుత్వం, తమకు ఎదురులేదని, తాము తప్ప ఈ రాజ్యాన్ని పాలించే అర్హత ఎవరికి లేదని, ప్రజలకు వేరే ప్రత్యామ్నాయం లేదని విర్రవీగుతున్న సమయంలో, ఎవరూ ఊహించని ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. అధికార మత్తులో జోగుతున్న అప్పటి ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో తమ ప్రభుత్వంపై విశ్వాసం రోజు రోజుకు తిరిగిపోతున్నది అనే వాస్తవాన్ని




గ్రహించలేకపోయారు. ఒకటి, రెండు రాజకీయ మార్పులు సూచనప్రాయంగా కనిపించినా, వాటిని పట్టించుకోలేదు. పర్యవసానంగా వెళ్ళూనుకొని ఉన్న భారీ వృక్షం ఒక్క గాలివానకు పడిపోయినట్లు పార్టీ కకావికలమైంది. ఆ వృక్షాన్ని నమ్ముకొని గూళ్లు కట్టుకొని జీవిస్తున్న కొన్ని పక్షులు విపత్తును ముందే గ్రహించి వేరే వృక్షాన్ని ఆశ్రయించగా, పసిగట్టలేని కొద్దిమంది మాత్రం అలాగే ఉండిపోయి పడిపోయిన శకలాలు మళ్ళీ జీవం పోసుకుంటాయేమోనని ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని అస్థిర పర్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోగా, వారికే భూమరంగ్ అవుతున్నాయి. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు, కార్యకర్తలను, నాయకులను కార్యోన్ముఖులను చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. సమస్యల మీద సమస్యలు చుట్టుముట్టడంతో పాటు ఇంటిపేరు పెద్దాయనకు తలనొప్పిగా పరిణమించింది. పార్టీలో పెద్దాయన తరువాత తామే అంటూ ప్రత్యక్షంగా ఇద్దరు, పరోక్షంగా నలుగురు ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడుతుండడంతో పెద్దాయన వారిని ఏవిధంగా

2లో..

# రాహుల్ గాంధీకి ఈసీ అల్టిమేటం

## - వారం రోజుల్లోగా ఆధారాలు ఇవ్వాలని డెడ్‌లైన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడుతుందంటూ సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. దీనిపై ఈసీ స్పందిస్తూ రాహుల్ గాంధీ వారం రోజుల్లోగా తాను చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలకు సంబంధించిన ఆధారాలను చూపాలని లేదంటే బేషరుతగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈసీ డిమాండ్ చేసింది. తాము ఇచ్చిన వారం రోజుల గడువులోగా రాహుల్ గాంధీ తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలతో కూడిన అఫిడవిట్ సమర్పించకపోతే ఆయన చేసిన ఆరోపణలన్ని అవాస్తవమేనని ఈసీ స్పష్టం చేసింది. ఈ ఏడు రోజుల్లోగా ఆయన అఫిడవిట్ అయినా సమర్పించాలి లేదంటే క్షమాణలు అయినా చెప్పాలి తప్ప మరో మార్గం లేదని ఈసీ స్పష్టం చేసింది.
బీహార్ ఓటర్ల జాబితా సవరణ ఆపై దీనిపై రాహుల్ గాంధీ చేసిన ఓట్ చేరీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం నాడు అనగా ఆగస్టు 17న ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించింది. దీనిపై వివరణ ఇచ్చింది. ఈ క్రమంలో భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పౌరులు, పార్టీల మధ్య ఎన్నికల సంఘం ఎలాంటి వివక్ష చూపించదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ కొందరు కావాలనే ఈసీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు.

2లో..

# అమరావతి నిర్మాణంలో మరో దేశం.?

## - స్టార్టప్ ఏరియా అభివృద్ధికి ముందుకు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడు మీద ఉంది. 2028 నాటికి రాజధానికి ఒక రూపం తేవాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోక ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరుతూ ఆ మధ్య సీఎం చంద్రబాబు, ఇతర మంత్రులు సింగపూర్ పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ఓ దేశం ముందుకు వచ్చింది.

### సింగపూర్ విముఖత..

ఐదు రోజుల పర్యటన నిమిత్తం సీఎం



చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ దేశమంత్రులతో సైతం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు.

2లో..

# ఈ దీపావళికి డబుల్ బోనస్

## - జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను,

2లో..

# బ్యాలెట్, బుల్లెట్ ఒకే ఒరలో ఉండలేవు

## - నక్సల్స్‌తో చర్చలు అనడం హాస్యాస్పదం

**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** పేదరికం ఉన్నంతకాలం నక్సలిజం కొనసాగుతుందన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు అసంబద్ధమైనవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా విమర్శించారు. "నక్సల్స్‌తో చర్చలు జరపాలంటూ మాట్లాడటం హాస్యాస్పదం. గతంలో కాంగ్రెస్ నక్సలైట్లతో చర్చలు జరిపి ఏం సాధించింది?" అంటూ ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు నక్సలైట్లపై నిషేధం విధించిన కేసీఆర్, అధికారానికి దూరమైన తర్వాత చర్చల మాటలు తీసుకురావడాన్ని ఆయన ఆక్షేపించారు. నక్సల్స్ చేతిలో వేలాది మంది అమాయకులు మరణించినప్పుడు ఆ సంఘటనలను "సామాజిక కోణం"గా ఎందుకు చూడలేకపోయారు అని పౌర హక్కుల నేతల వ్యాఖ్యలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. నక్సల్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 50 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, 9 వేల మంది పోలీసులూ అమరులయ్యారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఆపరేషన్ కగార్‌ను నిలిపేయాలన్న ఆలోచనే లేదని, నక్సల్స్ నిర్మూలన పూర్తి అయేంత వరకూ ఈ యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2026 మార్చి నాటికి 'నక్సల్స్ ముక్త్ భారత్'



సాధించడమే లక్ష్యమని తెలిపారు. విద్యార్థి దశలోనే ఏబీవీపీలో ఫుల్ టైమర్‌గా పనిచేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, విద్యార్థుల సమస్యలపై పోరాడే సమయంలో తలపడ్డ కేసులే తనను రాజకీయాల్లోకి నడిపించాయని బండి సంజయ్ చెప్పారు. కరీంనగర్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో జరిగిన "నక్సల్స్ నరమేధం - మేధోమథనం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, నక్సల్స్ హింసకు గురైన ఏబీవీపీ కార్యకర్తలకు నివాళి అర్పించారు.

2లో..

# ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి

## - 20 ఏళ్లలో తొలి సీఎంగా అరుదైన రికార్డ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీంలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆగస్ట్ 21న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవాలని ఈ సందర్భంగా

2లో..

# బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే

## - విశాఖలో భట్టి కీలక వ్యాఖ్యలు

- బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభ్యంతరం
- మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు కట్టాలని స్పష్టీకరణ
- ఓట్ల తొలగింపుతో బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపణ

2లో..



# ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్

## - ప్రకటించిన నడ్డా

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్ పేరును ఎన్డీఏ ప్రకటించింది. ఆదివారం (ఆగస్టు 17, 2025) జరిగిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలు అందిస్తున్న సిపి రాధాకృష్ణన్ ఎన్డీఏ అభ్యర్థి అని బిజెపి జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జెపి నడ్డా ప్రకటించారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ మద్దతు ఇచ్చారు. జితన్ రామ్ మాంఝీ మాట్లాడుతూ, "ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ కు పూర్తి మద్దతు తెలుపుతున్నాం. మేం ఎన్డీఏతో నిలబడతాము" అన్నారు.



### - ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నాం

తదుపరి ఉపరాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరుకుంటున్నాం, దీని కోసం మేం ప్రతిపక్ష నాయకులను

2లో..

# అనంతపురం ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

## - ఉపేక్షించేది లేదంటూ వార్నింగ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** టాలీవుడ్ స్టార్ హీరో, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ మనవడు.. జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించినట్టు సమాచారం. పార్టీకి చెడ్డపేరు వచ్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారని అంటున్నారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలతో అమరావతిలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్ సిక్స్



పథకాల అమలు, ప్రజల స్పందనతో పాటు ఇటీవల చోటుచేసుకున్న వివాదాస్పద ఘటనలు ప్రధాన చర్చకు వచ్చాయని చెబుతున్నారు.

### - అనంతపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలపై అసహనం..

కాగా అనంతపురం ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు పార్టీ ఇమేజ్‌కి తీవ్ర నష్టం చేస్తాయని

2లో..

# జగన్ దేశాన్ని అవమానించారు.. జాతికి క్షమాపణ చెప్పాలి

## - జగన్ పై నారా లోకేశ్ తీవ్ర విమర్శలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** దేశ వ్యాప్తంగా ఆగస్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు జరుపుకున్నారు. కానీ ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇండిపెండెన్స్ డే సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేయకపోవడం దుమారం రేపుతోంది. దేశంలో ప్రతి వర్గం త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి సంబరాలు జరుపుకుంటే వైసీపీ అధినేత జగన్ మాత్రం ప్యాలెస్‌లకు పరిమితం అయ్యారని కూటమి నేతలు దుయ్యబట్టారు. దీనిపై



ఏపీ మంత్రి నారా లోకేష్ ఘాటుగా స్పందించారు. స్వాతంత్ర్య దినోత్సవం

2లో..

# స్థానిక సంస్థల ఎన్నికలపై బిగ్ అప్‌డేట్

## - ఆగస్టు 23న నిర్ణయం

2లో..



# రాహుల్ గాంధీకి ఈసీ అల్టిమేటం

ఈసీ భుజం మీద తుపాకీ పెట్టి ఓటర్లతో రాజకీయం చేయాలనే కుట్ర చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. అలానే తమని బెదిరించాలని చూస్తే భయపడమని తప్పుడు ఆరోపణలకు తాము అసలే బెదరమని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే బీహార్‌లో ఓటర్ల జాబితా సవరించామని అక్కడ ఓట్ చోరీ జరిగిందనేది పచ్చి అబద్ధమని తెలిపారు.అయితే కొందరు కావాలనే రాజకీయంగా లబ్ధి పొందడం కోసమే ఓట్ చోరీ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తేల్చి చెప్పారు. ఆధారాలు లేకుండా ఎన్నికల సంఘాన్ని విమర్శించడం సరి కాదన్నారు. అర్హులైన వారి ఓటు తొలగిస్తే వారు అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం ఇచ్చామని తెలిపారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అన్ని పార్టీలను భాగస్వామ్యం చేశామని అయినా సరే రాహుల్ గాంధీ ఓట్ చోరీ అనడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందవచ్చని తెలిపారు. దీనిపై రాహుల్ గాంధీ ఏ విధంగా రియాక్ట్ అవుతారో చూడాలి.

# అమరావతి నిర్మాణంలో మరో దేశం.?

మంత్రి టాన్ సి లంగ్ తో చంద్రబాబు స్వయంగా భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణంలో భాగం కావాలని కోరారు. దీనికి ఆయన అంగీకరించలేదంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అనూహ్యంగా మరో దేశం అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. సింగపూర్ కు బదులుగా వియత్నం ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమరావతిలో రెండు వేల ఎకరాల్లో స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేసేందుకు వియత్నం ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.

**- స్టార్టప్ ఏరియా అభివృద్ధి**

నవ నగరాల్లో అమరావతిని నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందులో భాగంగా స్టార్టప్ ఏరియాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు చంద్రబాబు. దానిని అభివృద్ధి చేయడం ద్వారా అమరావతికి ఒక తుది రూపం తీసుకురావాలని భావిస్తున్నారు. గతంలో ఆ బాధ్యతను సింగపూర్ కు అప్పగించారు. అయితే 2019లో ప్రభుత్వం మారడం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాజధానుల వైపు మొగ్గు చూపిన నేపథ్యంలో దానికి బ్రేక్ పడింది. అప్పట్లో సింగపూర్, సి ఆర్ డి ఏ మధ్య 1679 ఎకరాల స్టార్టప్ ఏరియా అభివృద్ధికి ఒప్పందం కుదిరింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులను దారుణంగా అవమానించింది. రకరకాలుగా అమరావతిపై విషం చిమ్మింది. ఇప్పుడు కూడా చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటన నేపథ్యంలో విపరీతమైన మెయిల్స్ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి తరుణంలో వియత్నం ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో పాలు పంచుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# ఈ దీపావళికి డబుల్ బోనస్

వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. “ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది” అని మోదీ అన్నారు. ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

# బ్యాలెట్, బుల్లెట్ ఒకే ఒరలో ఉండలేవు

**- నక్సలిజం నిర్మూలనకు కేంద్రం కట్టుబడి ఉంది**

ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 2026 మార్చిలోపు దేశాన్ని నక్సల్స్ విముక్తంగా మార్చాలనే సంకల్పంతో ముందుకెళ్తోంది. హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో ‘ఆపరేషన్ కగార్’ ప్రారంభించి, దశగా దశలవారీగా చర్యలు తీసుకుంటోంది. గతంలో యూపీఏ పాలనలో 200కి పైగా జిల్లాల్లో ఉన్న నక్సలిజం, నేడు కేవలం 12 జిల్లాలకు పరిమితమైందని తెలిపారు. నక్సలిజం వల్ల అభివృద్ధి ఆగిపోవడమే కాక, వేలాది మంది ప్రజలు, పోలీసులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితిని గుర్తు చేశారు. విద్య, ఆరోగ్యం, రవాణా రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఇది ప్రజాస్వామ్యాన్ని సంక్షోభంలోకి నెట్టిందని అన్నారు. తుపాకులు చేతపట్టి పోరాటం చేస్తూ, పేదల అభివృద్ధిని అడ్డుకుంటూ వచ్చే వారు దేశ భక్తులుగా ఎలా పరిగణించగలమని ప్రశ్నించారు.

**- నక్సల్స్ చర్చలతో మారరని చరిత్రే చూపింది**

నక్సల్స్‌తో గతంలో జరిగిన చర్చలు ఫలితాలివ్వలేదని గుర్తు చేస్తూ, తుపాకి కింద చర్చలేంటని ప్రశ్నించారు. నక్సలైట్లపై ప్రేమ చూపుతున్న నాయకులు నిజంగా గట్టిగా ఉండాలంటే, రాష్ట్రంలో నక్సలైట్లపై విధించిన నిషేధాన్ని ఎత్తేయమని సవాల్ విసిరారు. పదేళ్లపాటు సీఎంగా ఉన్నప్పుడు చర్చల సంగతి ఎందుకు గుర్తుకు రాలేదని కేసీఆర్‌పై బండి సంజయ్ మండిపడ్డారు. అర్బన్ నక్సల్స్ అనే పేరుతో నిషేధిత సంఘాలకు మద్దతు ఇచ్చే నాయకులు విద్యా సంఘాల్లో సభ్యులను నియమించడం ఏమాత్రం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. మానవ హక్కుల పేరుతో నక్సల్స్ కార్యకలాపాలను సమర్థించడం అమానుషమని, తుపాకుల వీడే వరకు సామాజిక కోణం చర్చకు సంబంధం లేదని స్పష్టం చేశారు.

# ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి


ఆయనను ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు కొత్త హాస్టళ్లను ప్రారంభించనున్నారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ హాస్టళ్లు 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించగలవు. అలాగే, గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే మరో రెండు హాస్టళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరుగనుంది. ప్రస్తుతం ఓయూలో 25 హాస్టళ్లలో సుమారు 7,223 మంది విద్యార్థులు నివసిస్తున్నారు. కొత్తగా ప్రారంభించనున్న హాస్టళ్లు అదనపు వసతిని అందించనున్నాయి. అదనంగా, దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ నిర్మాణానికి కూడా సీఎం భూమిపూజ చేయనున్నారు. అదే రోజు ఓయూలోని టాగూర్ ఆడిటోరియంలో 1000 మందికి పైగా ప్రొఫెసర్లు, విద్యార్థుల సమక్షంలో “తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు – ప్రభుత్వ ప్రణాళిక” అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొననున్నారు. 20 ఏళ్ల తర్వాత ఓయూలో ముఖ్యమంత్రి హోదాలో ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి కావడం విశేషం. ఈ సందర్భంగా “సీఎం రీసెర్చ్ ఫెలోషిప్” మరియు విదేశీ విద్యార్థి పర్యటనలకు ఆర్థిక సహాయ పథకాలను కూడా ప్రారంభించనున్నారని వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

# చీర - సారె అందజేసిన విప్ ఆది శ్రీనివాస్

**– ఇందిరమ్మ ఇళ్ల గడప పూజా కార్యక్రమాలకు విప్ ఆది హాజరు**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని బాలానగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల గడప పూజా కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు చీర – సారెలు అందజేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చుతోందని అన్నారు. గత ప్రభుత్వం మోసం చేసినా, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను శరవేగంగా కొనసాగిస్తోందని తెలిపారు. ఇప్పటికే లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలతో దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై

# తేల్చాల్సింది కేంద్రమే

హైదరాబాద్ / విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై కొత్త ప్రాజెక్టులు నిర్మించడం చట్టబద్ధం, న్యాయబద్ధమని ఆయన స్పష్టం చేశారు. అసలు తెలంగాణ ఏర్పడటానికి ప్రధాన కారణమే నదీ జలాల వినియోగమేనని భట్టి గుర్తుచేశారు. ఈ మేరకు భట్టి మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్నదే నదీ జలాల కోసం, బీడు భూములను సాగులోకి తెచ్చుకోవడం కోసం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయ్యి, వాటాల కేటాయింపు జరగడం తర్వాతే మిగులు జలాల అంశంపై స్పష్టత వస్తుందని చెప్పారు.అలానే ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్, దేవాదుల వంటి ప్రధాన ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదని భట్టి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి కాకముందే కొత్త ప్రాజెక్టులపై చర్చ జరగడం అన్యాయం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టుల పూర్తి తర్వాతనే వాటాలను తేల్చి, మిగిలిన నీటిని వాడుకోవచ్చని స్పష్టం చేశారు. తమ అవసరాలు తీరకముందే దిగువ ప్రాంతాల్లో ప్రాజెక్టులు కడితే ఆ తర్వాత కేటాయింపుల సమస్యలు మరింత పెరుగుతాయని భట్టి హెచ్చరించారు. సముద్రంలోకి వెళ్లే నీరు వృథా అవుతుందని చెప్పడం ఒక తప్పుదారి చూపే వాదన అని ఆయన వ్యాఖ్యానించారు. నీటి వాటాలను నిర్ధారించడం, రాష్ట్రాల మధ్య సమానంగా పంచడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలంగా నిలబడిందని భట్టి అన్నారు. అసంతృప్తి ఉందని ప్రచారం చేయడం కొందరి కుతంత్రం మాత్రమేనని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశాల దృష్టితో పాలన చేస్తారని, ఆయన విధానాలు రాష్ట్ర ప్రయోజనాలకే కట్టుబడి ఉంటాయని భట్టి తెలిపారు. జగన్ చేసిన ఆరోపణలు వ్యక్తిగతమైనవే తప్ప వాస్తవం కాదని ఆయన వ్యాఖ్యానించారు. కానీ ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం వరద నీటిని వినియోగించడం సమర్థించారు. దాంతో ఈ అంశం రెండు రాష్ట్రాల మధ్య రాబోయే రోజుల్లో చర్చలకు దారి తీసే అవకాశముంది. మరోవైపు విశాఖపట్నంలో జరిగిన ‘ఓట్ల చోరీ’ నిరసన కార్యక్రమంలో కూడా భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## జగన్ దేశాన్ని అవమానించారు..

# జాతికి క్షమాపణ చెప్పాలి

నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయకపోవడం జగన్ అహంకారం మాత్రమే కాదు, దేశానికి స్వాతంత్ర్యం అందించడానికి పోరాడిన వారు, త్యాగాలు చేసిన వారిని అవమానించడమే అన్నారు. దేశ ప్రజలకు వైఎస్ జగన్ క్షమాపణ చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**- జగన్ ఇలా చేయడం సరికాదు.. టీడీపీ నేతలు**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, లేళ్ల అప్పిరెడ్డి గారు, మాజీ మంత్రులు జోగి రమేశ్, వెల్లంపల్లి శ్రీనివాస్, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి ఆలూరి సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ గారు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కానీ మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కడా జాతీయ జెండాను ఆవిష్కరించలేదని టీడీపీ నేతలు దీన్ని తప్పుపడుతున్నారు. జగన్ తీరు సరికాదని టీడీపీ నేతలు హితవు పలికారు.

**- జగన్ జీవితంలో మాయగా మచ్చగా..**

“ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన వ్యక్తిగా స్వాతంత్ర్య దినోత్సవానికి అర్థాన్ని జగన్ గుర్తించకపోవడమేంటి ? పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలు వైసీపీకి నిరాశ కలిగించి ఉండవచ్చు. కానీ దేశపండుగ ఇండిపెండెన్స్ డేను మర్చిపోవడం ఏంటి? ఇది మీ రాజకీయ జీవితంలో మాయని మచ్చగా మిగిలిపోతుంది” అని టీడీపీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్‌లో ఇలా ప్రశ్నించారు.

**- జగన్ మానసిక స్థితిని సూచిస్తుంది..**

మరో టీడీపీ నేత, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఈ విషయంపై ఘాటుగా స్పందించారు. ఆగస్టు 15న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించకపోవడం వైసీపీ అధినేత వైఎస్ జగన్ జెండాను అవమానించినట్టే. పార్టీ అధ్యక్షుడిగా, గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న నేత స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్లక్ష్యం చేయడం ఏంటని తీవ్రంగా తప్పుబట్టారు.?

పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమి జగన్‌కు నిరాశ కలిగించింది. కానీ ఇండిపెండెన్స్ డే రోజు జాతీయ పతాకం ఆవిష్కరించడానికి దూరంగా ఉండటం ఆయన మానసిక స్థితిని సూచిస్తుందని” ధూళిపాళ్ల అన్నారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు టీడీపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనకుండా మాజీ సీఎం జగన్ చేసిన చర్య ఆయన అహంకారాన్ని బయటపెట్టిందన్నారు.

రిక్షావాలా, ఆటో డ్రైవర్లు నుంచి దేశ ప్రధాని వరకు, ఇతర బడుగు వర్గాల వారు దేశభక్తిని చాటుకుంటూ జాతీయ జెండా ఆవిష్కరించడం, ఆ కార్యక్రమాల్లో పాల్గొనడం చేస్తూ స్ఫూర్తి కొనసాగించారు. కానీ మాజీ సీఎం, పార్టీ అధినేత అయి ఉండి జగన్ త్రివర్ణ పతాకం ఎగురవేయకపోవడం అభ్యంతరకరమని టీడీపీ నేతలు పేర్కొన్నారు. తాను చేసిన తప్పిదానికి జగన్ క్షమాపణ చెప్పాలని కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై బిగ్ అప్‌డేట్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సెప్టెంబర్ నెలాఖరులోపు ఎన్నికలను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా తేలకపోవడంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ అంశాలపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు గాంధీ భవన్‌లో జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశాన్ని నిర్వహించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు సూచించారు.

**- ఎన్నికల వాయిదాకు సంకేతాలు..**

ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు వంటి ప్రముఖులు పాల్గొన్నారు. పీఏసీ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత నిర్మాణం వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ నెల 16, 17 వ తేదీల్లో పీఏసీ సమావేశం నిర్వహించాల్సి ఉండగా అది కుదరలేదు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఒక మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సెప్టెంబర్ చివరినాటికి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కానందున కోర్టును గడువు కోరతామని పరోక్షంగా సంకేతాలిచ్చారు. పీఏసీ సమావేశంలో మెజారిటీ సభ్యుల అభిప్రాయాల ప్రకారం ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. దీంతో అధికార పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతుందా లేక వాయిదా కోరుతుందా అనేది ఉత్కంఠగా మారింది.

**- స్థానికంగా ప్రజల అసంతృప్తి..**

ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై క్షేత్రస్థాయిలో ప్రజలు, ఆశావహులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాలు లేకపోవడం వల్ల నిధుల విడుదల జరగడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, సమస్యలు పేరుకుపోతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు పీఏసీ సమావేశం వైపు ఆసక్తిగా చూస్తున్నారు. పీఏసీ సమావేశం తర్వాత అధికార పక్షం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది.

## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా

# సిపి రాధాకృష్ణన్

సంప్రదించామని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా పేర్కొన్నారు. అనారోగ్య కారణాలతో జగదీప్ ధంఖర్ జూలై 21న ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు, ఆ తర్వాత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థి ఎవరు అనే దానిపై పలువురి పేర్లు ప్రచారం జరిగాయి. త్వరలో మహారాష్ట్రకు కొత్త గవర్నర్ రావచ్చు. రాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ తరపున ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా ఎంపిక చేయగా త్వరలో రాష్ట్ర గవర్నర్ పదవిని మరొక సీనియర్ నాయకుడికి అప్పగించనున్నారు. ప్రధాని మోదీ రాధాకృష్ణ పేరును ఆమోదించినట్లు సమాచారం.

**- గత ఏడాది మహారాష్ట్ర గవర్నర్‌గా నియామకం**

చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్ ను గత ఏడాది మహారాష్ట్ర 24వ గవర్నర్‌గా నియమించారు. నేడు జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ భేటీలో ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఆయనను అభ్యర్థిగా ఎంచుకున్నారు. ఎన్డీఏ ఆయనను ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అభ్యర్థిగా ఎంపిక చేసినందున, మహారాష్ట్రకు త్వరలో కొత్త గవర్నర్ రావచ్చు.

**- ఎవరీ సి.పి. రాధాకృష్ణన్**

సీపీ రాధాకృష్ణన్ తమిళనాడులోని తిరుపూర్‌లో 1957 మే 4న జన్మించారు. ఆయన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. ఆయనకు తమిళనాడులో నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)తో ప్రారంభించి, 1974లో భారతీయ జనసంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. సి.పి. రాధాకృష్ణన్ 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శి అయ్యారు. 1998, 1999లలో జరిగిన ఎన్నికల్లో కోయంబత్తూరు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2004లో న్యూయార్క్‌లో పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో భాగంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని ఉద్దేశించి రాధాకృష్ణన్ ప్రసంగించారు. అనంతరం 2004–2007 వరకు బీజేపీ తమిళనాడు అధ్యక్షుడిగా పనిచేశారు.

**- జార?ండ్ గవర్నర్‌గా సేవలు**

అప్పట్లో సాగర్ మాల ప్రాజెక్ట్, సమాన పౌర స్మృతి, ఉగ్రవాదం నిర్మూలన, మాదకద్రవ్యాల సమస్య, అంటరానితనం నిర్మూలన వంటి వివిధ సామాజిక సమస్యలపై రాధాకృష్ణన్ 19 వేల కిలోమీటర్ల భారీ రథయాత్ర నిర్వహించారు. వివిధ పార్టీలు, అధికార పదవుల్లో పనిచేసిన తర్వాత రాధాకృష్ణన్‌ను ఫిబ్రవరి 2023లో జార?ండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. గత ఏడాది మహారాష్ట్ర గవర్నర్‌గా అయినప్పటినుంచి అక్కడే సేవలు అందిస్తున్నారు.

## అనంతపురం ఘటనపై

# సీఎం చంద్రబాబు సీరియస్

సీఎం అభిప్రాయపడ్డారని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. చిన్నపాటి విమర్శలు కూడా ప్రతిపక్షానికి ఆయుధాలుగా మారుతాయని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా క్రమశిక్షణా చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సంబంధిత ఘటనలో తప్పు లేకపోయినా తప్పుడు ప్రచారం జరుగుతుంటే వెంటనే బయటకు వచ్చి ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉందని నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు.

**- ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ ఘటనలపై ఆగ్రహం..**

అంతే కాకుండా ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యేలపై వస్తున్న వార్తా కథనాలు కూడా సీఎం దృష్టికి వచ్చాయని అంటున్నారు. ఈ విషయంలో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని వ్యక్తిగత చర్యలు పార్టీకి చెడ్డపేరు తెచ్చే పరిస్థితులు సృష్టిస్తే పార్టీ కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని నేతలకు దిశానిర్దేశం చేశారని చెబుతున్నారు. గ్రూపు తగాదాలు, వ్యక్తిగత విభేదాలు వల్ల పార్టీకి నష్టం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సీఎం అన్నారట. ప్రతి నాయకుడు పార్టీ గౌరవాన్ని కాపాడేలా ప్రవర్తించాలని సూచించారట. మరోవైపు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్న స్త్రీశక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా అద్భుత స్పందన తెచ్చుకుందని సీఎం పేర్కొన్నారు. ఈ విజయాన్ని జీర్ణించుకోలేని వైసీపీ, తమ అనుబంధ మీడియాతో కలిసి తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. అందుకే ప్రతి నాయకుడు వెంటనే ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలను తెలియజేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు భారీ విజయాన్ని సాధిస్తున్నాయని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇక అన్నదాత సుఖీభవ పథకం అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ర్యాలీలు, కార్యక్రమాలపై సీఎం ఆరా తీసినట్టు నేతలు పేర్కొన్నారు. పథకాల అమలులో ఎమ్మెల్యేలు, మంత్రులు యాక్టివ్ గా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు.

# రంగులు మారుతున్న రాజకీయాలు

సంజాయించాలనే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారంలో ఉండగా చిన్న సమస్యలుగా వీటిని గోటితో తీసివేసిన పెద్దాయనకు అధికారం కోల్పోయిన మరుక్షణం ఈ సమస్యలే పెనుభూతాలుగా మారాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఏవిధంగా మంత్రాంగం చేయాలనే విషయంలో పెద్దాయన ఫాంహౌస్ నుంచి సంధిస్తున్న ఒక్కో అస్త్రం కొద్దిదూరం ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకునే లోపే అంతర్ధానం అవడం కనిపిస్తోంది. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లివచ్చిన తరువాత వ్యక్తిగతంగా ప్రజల్లోకవిత ప్రాభవం ఈమేరకు ఉందని పెద్దాయన పరీక్షించేందుకు చేసిన ప్రయత్నం పార్టీలో వేరేలా ప్రకంపనలకు దారితీసింది. జాగృతి పేరుతో కవిత దూకుడు పార్టీలో కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. కొన్ని విషయాలపై పార్టీ నాయకులన్నా ముందే స్పందించడం, కార్యక్రమాల నిర్వహణతో కంటిగింపయ్యింది. ఒక దశలో పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లుగా భావించే ఒకరిద్దరు నాయకులపై చేసిన వ్యాఖ్యలు గందరగోళ పరిస్తితులకు దారితీశాయి. పార్టీ వీడి కొత్త కుంపటి పెట్టే అవకాశాలున్నాయని కూడా ఊహాగానాలు ఊపందుకున్నాయి.

**- అటకెక్కిన దీక్ష**

బీసీ రిజర్వేషన్లపై ఏకంగా 72 గంటల దీక్ష చేస్తానని ప్రకటించిన కవిత 24 గంటలు కాకముందే అకస్మాత్తుగా దీక్ష విరమించుకోవడం వెనుక పెద్దాయన ఆదేశాలున్నట్లు వార్తలు వచ్చాయి. అన్న చెల్లెళ్ళు రాఖీతో నైనా ఏకం అవుతారని భావించిన ఆ పార్టీ నాయకులు నిరాశకు గురయ్యారు. ప్రతీరోజు ఏదోవిధంగా వార్తల్లో వ్యక్తిగా మైలేజ్ అందుకున్న కవిత ఒక్కసారిగా మౌనం వహించడానికి కారణాలు ఏమై ఉంటాయనే విషయంలో చర్చ ఊపందుకుంది. ఆ తరువాత కొడుకు చదువుల కోసం 15 రోజులు అమెరికా ప్రయాణం పెట్టుకున్న కవిత తిరిగి వచ్చే వరకు పరిస్థితిపై వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు.

**- అటు కాంగ్రెస్ లో..**

మంత్రి పదవి కోసం అంగలారుస్తూ నోటికి వచ్చిందలా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. రోజు, రోజుకు కొత్త రకం గళం విప్పుతున్న కోమటిరెడ్డి ఎపిసోడ్ ఎలా ముగుస్తుందని చర్చ కాంగ్రెసులో అంతర్గతంగా జరుగుతోంది. కానీ ఒక్క అన్న తప్ప ఎవరూ ఈ విషయంలో నోరు మెదపడం లేదు. కోమటిరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి ఊకోబెడతారా.? లేక ఆయనే విసిగిపోయి ఊకుంటారా..? అని కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

**- గువ్వల ఎపిసోడ్**

కేసీఆర్ కు అనుంగు అనుచరుడైన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎటు వెళ్తాడో అనే ఎపిసోడ్ మాత్రం వారం రోజులు షేక్ చేసింది. బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన “గువ్వ”ల ఏ గూటికి చేరుతుందో అనే విషయంలో చర్చ ఊపందుకుంది. చివరకు ఊహించినట్లుగానే బీజేపీ లో చేరడంతో ఆ ఎపిసోడ్ కు తెరపడింది.

**- బీజేపీ లో కూడా అదే తంతు..**

బీజేపీలో అధ్యక్ష ఎన్నికలు పార్టీలో విభేదాలను బహిర్గతం చేశాయి. కట్టర్ హిందుత్వ వాది ఆయన రాజా సింగ్ ఈ పరిణామాలతో పార్టీకి రామ్ రామ్ చెప్పాల్సివచ్చింది. బయటికి వచ్చిన రాజసింగ్ మళ్లీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా ఫలితం లేకపోవడంతో ఆయన అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ లో చేరలేక, ఇటు బీజేపీకి దూరమై ఏకాకిగా మిగిలిపోయాడు.అధికార పార్టీ నుంచి ప్రతిపక్షాల వరకు అన్ని పార్టీల్లో బేధాభిప్రాయాలు, అభిప్రాయ బేధాలు పొడసొపుతూనే ఉంటాయి. కొన్ని వాటంతట అవే సద్దుమణుగుతాయి. కొన్ని నాయకత్వ చొరవతో పరిష్కారమవుతాయి. ఏదోవిధంగా వార్తలకు ఎక్కాలని, ప్రతీ రోజు తనపేరు మారుమోగాలని ఒకటి, రెండు మీడియాలో కామెంట్ చేయడం, సోషల్ మీడియాలో వైరల్ కావడం, వాటిపై విశ్లేషణలతో హైలైట్ కావడం, వాటిని ఆధారంగా చేసుకొని ప్రత్యేక ఇంటర్వ్యూలు ప్రసారం చేయించుకొని తమకుతామే పెద్ద నాయకుడిగా ఊహించుకోవడం పరిపాటిగా మారింది. తద్వారా కొన్ని పెయిడ్ మీడియా వ్యవస్థలు సొమ్ము చేసుకునేందుకు ఉపయోగించుకుంటున్నాయి.



# హెడ్‌ఫోన్స్ ఎక్కువగా వాడుతారా?

ఇయర్ బడ్స్, ఇయర్ ఫోన్స్ వాడేవారు తక్కువ శబ్దంలోనే ఉపయోగించండి. ఇయర్‌బడ్స్‌కి బదులుగా ఓవర్ ది ఇయర్ హెడ్‌ఫోన్స్ వాడటం మంచిది. చెవిపై పెట్టుకునే హెడ్‌ఫోన్స్ వల్ల ధ్వని చెవిలోకి నేరుగా వెళ్ళదు. కాబట్టి తక్కువ హాని కలుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, ఇయర్‌బడ్స్‌ను వాడిన తరువాత ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటం తప్పనిసరి. లేదంటే, దుమ్ము పడితే చెవి ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తే అవకాశం ఉంటుంది. ఇటీవల ఓ ప్రముఖ ఇన్‌ఫ్లుయెన్సర్ ఇయర్‌బడ్స్ వల్ల 45శాతం వినికిడి శక్తి కోల్పోయినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ కాస్త వైరల్‌గా మారటంతో ఇయర్‌బడ్స్ వల్ల నిజంగానే చెవుడు వస్తుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. 85 ఎదీ కంటే ఎక్కువ శబ్దం చెవులకు హానికరం అంటున్నారు వైద్య ఆరోగ్య నిపుణులు. తీవ్రమైన శబ్దాలు వినడం వల్ల చెవుల్లోని కణాలు దెబ్బతిని వినికిడి శక్తిని ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు. వాల్యూమ్‌ను మీడియం స్థాయి కన్నా మించకుండా చూసుకోవటం చాలా ముఖ్యం. అందుకోసం ముందుగానే మీ వాల్యూమ్‌ను మీడియం స్థాయిలో సరి చేసి పెట్టుకోవాలి. ఇయర్‌బడ్స్ వల్ల శబ్ద తీవ్రత నేరుగా చెవి పొర, లోపలి చెవిపై పడుతుంది. అటువంటప్పుడు ఆ తీవ్రత చెవుల లోపలి భాగాలకు చాలా హానికరం. భారీ శబ్దాల వల్ల చెవి లోపల కణాలు కాలక్రమేణా దెబ్బతింటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇయర్‌బడ్స్ వల్ల వినికిడి శక్తి ఒకటి లేదా రెండు రోజుల్లో కాదు, దీర్ఘకాలికంగా వాడితే ప్రభావితం అవుతుంది. మీరు కూడా ఎక్కువ శబ్దంతో ఇయర్‌బడ్స్ వాడుతుంటే జాగ్రత్త. గంటల కొద్దీ ఇయర్‌ఫోన్స్‌ను వాడితే చెవులే కాదు, పరికరమూ దెబ్బతింటుంది.

ఇయర్‌బడ్స్ వాడక తప్పనిసరి అయితే, ఎక్కువసేపు వాడకుండా విరామం తీసుకుంటూ వాడండి. ఇయర్ బడ్స్, ఇయర్ ఫోన్స్ వాడేవారు తక్కువ శబ్దంలోనే ఉపయోగించండి. ఇయర్‌బడ్స్‌కి బదులుగా ఓవర్ ది ఇయర్ హెడ్‌ఫోన్స్ వాడటం మంచిది. చెవిపై పెట్టుకునే హెడ్‌ఫోన్స్ వల్ల ధ్వని చెవిలోకి నేరుగా వెళ్ళదు. కాబట్టి తక్కువ హాని కలుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, ఇయర్‌బడ్స్‌ను వాడిన తరువాత ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటం తప్పనిసరి. లేదంటే, దుమ్ము పడితే చెవి ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తే అవకాశం ఉంటుంది.

# పెంపుడు జంతువులతో తస్మాత్ జాగ్రత్త..!



రోజురోజుకూ పెంపుడు జంతువులు పెంచుకునే వారి సంఖ్య పెరిగిపోతుంది. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు కుక్కలు, పిల్లులను, కుందేళ్లను, చిలుకలును పెంచుకోవడానికి ఇష్టపడతున్నారు. వాటితో ఆడుకోవడం, ఫొటోలు దిగడం. సరదాగా బయటకు తీసుకెళ్తూ ఎంజాయ్ చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వాటిని ముద్దాడుతూ సంబరపడిపోతుంటారు. అయితే పెట్స్ పెంచుకునే వాళ్లు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని.. వాటిన వల్ల మనకు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకు ఆ వ్యాదులు ఏంటో తెలుసుకుందాం పదండి. పేద దనిక, తేడా లేకుండా తమకు తినడానికి ఉన్న లేకున్నా.. పెంపుడు జంతువులను పెంచుకొని వాటిని ఆలనా పాలనా చూసుకుంటూ ఉంటారు చాలా మంది. అయితే ఇళ్లలో జంతువులను పెంచుకునేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాటి ద్వారా మనకు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అంటున్నారు. వాటి ఏ విదంగా పెంచాలో తెలుసుకొని వాటిని వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడాలని చెబుతున్నారు. అందుకోసం పెంపుడు జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జూలై 6న నిర్వహించే ప్రపంచ జునోసిస్ డే కార్యక్రమానికి వెళ్లమని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా అవగాహన కల్పిస్తారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ పాశ్చర్ అనే సైంటిస్ట్ అనేక పరిశోధనలు చేసి రేబిస్ వ్యాధి నివారణకు టీకాను కనుగొన్నాడు. 1885వ సంవత్సరం జులై 6న ఫ్రాన్స్‌లో పిచ్చికుక్క కాటుకు గురైన ఓ బాలుడికి ఈ టీకాను ఇవ్వడం ద్వారా అతని ప్రాణాలు కాపాడారు. అప్పటి నుంచి ఏటా జులై 6న జూనోసిస్ డే నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం జూనోసిస్ డే సందర్భంగా విజయవాడలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు పసువర్ధక శాఖ అధికారులు. అయితే శాస్త్రవేత్తలు, వైద్యుల అంచనాల ప్రకారం జంతువుల నుంచి మనుషులకు దాదాపుగా 190 రకాల వ్యాధులు సోకతాయని తెలిపారు. ఇప్పటి వరకు మానవులకు సంక్రమించే వ్యాధుల్లో 75 శాతం అంటువ్యాధులు కాగా, వాటిలో 60 శాతం జంతువుల నుంచి సంక్రమిస్తున్నవేనాని వివరించారు. పశువుల ద్వారా మశూచి, గాలికుంటు, రేబిస్, ఆంత్రాక్స్, లిస్టీరియోసిస్, బ్రూసెల్లోసిస్, క్యూ ఫీవర్, క్షయ, తామర, బెబీసియోసిస్, ఫైలేరియాసిస్, హైడాటిడోసిస్, ట్రిపనసోమియాసిస్, వ్యాపిస్తాయి. టాక్సోప్లాస్మోసిస్ వ్యాధులు గొర్రెలు, మేకలు ద్వారా రేబిస్, ఆంత్రాక్స్, లిస్టీరియోసిస్ , బ్రూసెల్లోసిస్, క్యూ ఫీవర్, సాల్మొ నెల్లోసిస్, హైడాటిడోసిస్, ట్రిపనసోమియాసిస్, వ్యాపిస్తాయి. టాక్సోప్లాస్మోసిస్ వ్యాధులు సక్రమిస్తాయని తెలిపారు. ప్రమాదవశాత్తు పెంపుడు జంతువులు కాటు వేసినా, గోర్లతో రక్కినా వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదిని అంటున్నారు. పెంపుడు జంతువులను ఎంత వరకు ప్రేమించాలో అంతలోనే ఉంచాలని.. వాటికి అతిగా గారాబం చేసి ప్రాణాల పైకి తెచ్చుకోవద్దని పసువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు అన్నారు. పెంపుడు జంతువుల వైద్యానికి వచ్చేవారిలో 90 శాతం మంది కుక్కలు పెంచుకునే వారే ఉంటున్నారని, వాటిని తాము నివసించే పడక గదులలో పడుకోబెట్టుకోవటం, వంట గదులలో పాత్రలతో ఆడుకోవటం, పిల్లలు తమ ఒల్లో పెట్టుకొని ఆడుకోవటం తగ్గించాలని తెలిపారు. పిల్లలు వాటితో ఆడుకున్న తర్వాత వారి చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలని సూచించారు. లేకుంటే వ్యాధుల సంక్రమించే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా కుక్కలకు సరైన వయసులో టీకాలు వేయించుకోవాలని, పుట్టిన 45 వ రోజు, 60వ రోజు, 90వ రోజు, అక్కడి నుంచి ప్రతీ 6 నెలలకు, 12 నెలలకు రాబీస్, ఇతర వ్యాధులను నివారించే టీకాలను వేసుకోవాలి తెలిపారు.

# సర్వరోగ నివారిణీ యోగా.. 30 రోజులు చేశారంటే..!



యోగాలో భాగంగా ధ్యానం, ప్రాణాయామం వల్ల మానసిక ప్రశాంతతా చేకూరుతుంది. శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యవంతులుగా మారేందుకు దోహదం చేస్తుందని యోగ శాస్త్రనిపుణులు చెబుతున్నారు. వరుసగా 30 రోజుల పాటు యోగా అభ్యాసం చేస్తే మీ శరీరంతో పాటు ఆరోగ్యంలో కూడా మీరు ఊహించని మార్పులను గమనిస్తారు. శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. రోజూ యోగా సాధన చేయడం ద్వారా రోగాలు దరిచేరవు. యోగాతో ఎలాంటి మానసిక సమస్యలైన తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారను. దీర్ఘకాలిక వ్యాధులను కూడా నయం చేయగల మహత్తర శక్తి యోగాకు ఉందని పలు పరిశోధనల్లో తేలింది. దీర్ఘకాలిక వ్యాధుల వల్ల కండరాలు బలహీన పడుతాయి. యోగాలో తేలికపాటి ఆసనాలు వేయడం వల్ల కండరాలు బలోపేతం అవుతాయి. అలాగే.. ధీర్ఘకాల నొప్పులు కూడా తగ్గుతాయని చెబుతున్నారు. యోగా సాధన చేయడం వల్ల శ్వాసకోశ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. యోగా, శ్వాస వ్యాయామాలు వల్ల ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపడుతుంది. ఒత్తిడిని తగ్గి, శ్వాసకోశ కండరాలు బలోపేతమవుతాయి. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతుల్యత సాధ్యమవుతుంది. యోగా ఒత్తిడిని తగ్గించడంలో, ఏకాగ్రతను పెంచడంలో, శారీరక బలాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. యోగా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అకారణంగా కలిగే కోపం, ద్వేషం లాంటి దరి చేరకుండా ఉంటుంది. కొందరికి చేస్తున్న పనులపై అస్సలు ఆసక్తి ఉండదు. అలాంటి వారు యోగా చేయడం వల్ల శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక యోగా మెదడును మెరుగుపరుస్తుంది. యోగా వృద్ధాప్యంలో జ్ఞాపకశక్తిని కాపాడుతుంది. వృద్ధాప్యంలో మెదడు ఆరోగ్యంగా ఉండడానికి, జ్ఞాపకశక్తి కోల్పోకుండా ఉండటానికి కూడా యోగా ఉపయోగపడుతుంది. యోగాలో భాగంగా ధ్యానం, ప్రాణాయామం వల్ల మానసిక ప్రశాంతతా చేకూరుతుంది. శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యవంతులుగా మారేందుకు దోహదం చేస్తుందని యోగ శాస్త్రనిపుణులు చెబుతున్నారు. వరుసగా 30 రోజుల పాటు యోగా అభ్యాసం చేస్తే మీ శరీరంతో పాటు ఆరోగ్యంలో కూడా మీరు ఊహించని మార్పులను గమనిస్తారు.

# తేనె స్వచ్ఛమైందని గుర్తించడం ఎలా..?



కానీ, నేటి కల్తీ ప్రపంచంలో తేనెను కూడా కల్తీ చేసి విక్రయిస్తున్నారు కొందరు కేటుగాళ్లు. అందుకే మీరు కొనుగోలు చేసే తేనె స్వచ్ఛమైనదా లేదా అని తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. మార్కెట్‌లో లభించే నకిలీ, కల్తీ తేనెను తాగితే అది ఆరోగ్యానికి మేలు చేయకపోగా, మరింత హాని కలిగించవచ్చు అంటున్నారు నిపుణులు. ప్రకృతి అందించే అద్భుతమైన ఆహారం తేనె.. అంతేకాదు.. ఇదో దివ్యౌషధం కూడా. ఎందుకంటే తేనెలో అనేక రకాల పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. రోగ నిరోధక శక్తిని పెంచడం నుండి శరీరాన్ని శక్తివంతం చేయడం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కానీ, నేటి కల్తీ ప్రపంచంలో తేనెను కూడా కల్తీ చేసి విక్రయిస్తున్నారు కొందరు కేటుగాళ్లు. అందుకే మీరు కొనుగోలు చేసే తేనె స్వచ్ఛమైనదా లేదా అని తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. మార్కెట్‌లో లభించే నకిలీ, కల్తీ తేనెను తాగితే అది ఆరోగ్యానికి మేలు చేయకపోగా, మరింత హాని కలిగించవచ్చు అంటున్నారు నిపుణులు.. స్వచ్ఛమైన తేనెను ఎలా గుర్తించాలో ఇక్కడ తెలుసుకుందాము. తేనె స్వచ్ఛతను గుర్తించేందుకు శుభ్రమైన గ్లాసులో నీటిని తీసుకోవాలి. అందులో ఒక చుక్క తేనె వేయాలి. అప్పుడు తేనె దిగువన స్థిరపడినట్లయితే, అది స్వచ్ఛమైనది అని అర్థం. అలాకాకుండా, దిగువకు చేరకముందే నీటిలో కరిగితే ఆ తేనె కల్తీది అని గుర్తించాలి. స్వచ్ఛమైన తేనెలో, ఈగ పడిపోవడం వల్ల చిక్కుకుపోదు. తిరిగి ఎగిరిపోతుంది. స్వచ్ఛమైన తేనెను కళ్లకు రాసుకుంటే కొంచెం మంటగా ఉంటుంది. కానీ జిగురు ఉండదు. స్వచ్ఛమైన తేనె వల్ల దుస్తులకు మరక చేయదు. స్వచ్ఛమైన తేనె పారదర్శకంగా ఉంటుంది. గ్లాస్ ప్లేట్‌లో తేనె చుక్కలు వేస్తే, దాని ఆకారం పాములాగా మారితే ఆ తేనె స్వచ్ఛంగా ఉన్నట్లే. తేనెను వేడి చేసి లేదా బెల్లం, నెయ్యి, పంచదార, చక్కెర మిఠాయి, నూనె, మాంసం, చేపలు మొదలైన వాటితో తినకూడదు.

# వర్షాకాలంలో దుస్తుల నుంచి దుర్వాసన వస్తుందా?



ఉతికిన తర్వాత సరిగ్గ ఆరకుంటే బట్టలు వాసన వస్తుంటాయి. వర్షం పడినప్పుడు ఎండ సరిగ్గా పడకపోవడం వల్ల బట్టలు సరిగ్గా ఆరిపోవు. దీంతో బట్టలు ఆరబెట్టడానికి చాలా సమయం పడుతుంది. సరిపడా వెలుతురు, గాలి లేకపోవడం వల్ల ఉతికిన బట్టలు దుర్వాసన రావడం ప్రారంభిస్తాయి. మీరు కూడా ఈ సమస్యను. వర్షాకాలంలో బట్టలు ఆరబెట్టడం ఓ పెద్ద సమస్య. సరిగ్గ ఆరకుంటే బట్టలు వాసన వస్తుంటాయి. వర్షం పడినప్పుడు ఎండ సరిగ్గా పడకపోవడం వల్ల బట్టలు సరిగ్గా ఆరిపోవు. దీంతో బట్టలు ఆరబెట్టడానికి చాలా సమయం పడుతుంది. సరిపడా వెలుతురు, గాలి లేకపోవడం వల్ల ఉతికిన బట్టలు దుర్వాసన రావడం ప్రారంభిస్తాయి. మీరు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారా? చాలా మంది బట్టలన్నింటినీ, తడి బట్టలతో సహా ఉతకడానికి ముందు ఒకే చోట కుప్పలుగా వేస్తారు. దీనివల్ల బట్టలలో బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు పెరుగుతాయి. దీనివల్ల బట్టలు దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఉతికిన తర్వాత కూడా ఈ వాసన పోదు. కాబట్టి ముందుగా బట్టలు కుప్పలుగా వేసే అలవాటును మానేయాలి. చాలా మంది డిటర్జెంట్ పౌడర్ కలిపిన తర్వాత గంటల తరబడి బట్టలను నీటిలో నానబెడతారు. ఎక్కువసేపు బట్టలను నానబెట్టడం మంచిది కాదు. వర్షాకాలంలో బట్టలను ఎక్కువసేపు నానబెట్టడం వల్ల బ్యాక్టీరియా పేరుకుపోతుంది. దీనివల్ల బట్టల నుంచి దుర్వాసన వస్తుంది. బట్టలు ఉతికేటప్పుడు డిటర్జెంట్‌లో బేకింగ్ సోడాను జోడించాలి. ఇది దుర్వాసనలను తగ్గించడంలో సహాయపడుతుంది. బట్టలు తాజాగా ఉంచుతుంది. బట్టల నుంచి దుర్వాసన రాకుండా నిరోధించడంలో వెనిగర్ కూడా సహాయపడుతుంది. దీని కోసం బట్టలు ఉతికిన తర్వాత శుభ్రం చేసిన నీటిలో అర కప్పు వెనిగర్ కలపాలి. లేదంటే బట్టలు ఉతికేటప్పుడు మీ డిటర్జెంట్‌లో వెనిగర్ జోడించండి. ఈ వెనిగర్ యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది బట్టలు దుర్వాసన రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. బట్టల దుర్వాసనను తగ్గించడానికి వాటిని పూర్తిగా ఆరబెట్టడం చాలా ముఖ్యం. ఇందు కోసం వర్షాకాలంలో తెరిచి ఉన్న కిటికీ కింద, బాల్కనీ లేదా ఫ్యాన్ కింద బట్టలు ఆరబెట్టవచ్చు. తద్వారా బట్టలు త్వరగా ఆరడమే కాకుండా దుర్వాసనను కూడా నివారిస్తుంది. మీ బట్టలు ఉతికిన తర్వాత, వాటిని సువాసనగల ఫాబ్రిక్ కండిషనర్‌లో కొద్దిసేపు నానబెట్టండి. ఇది మీ బట్టలు దుర్వాసన రాకుండా నిరోధించడంలో సహాయపడతాయి. కొంతమంది



# బెల్లం టీ తాగితే ఇన్ని లాభాలా ?

బెల్లం, అల్లం కలిపిన టీ ఆరోగ్యానికి మంచిది. బెల్లం టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. ప్రతిరోజూ ఒకటి లేదా రెండుసార్లు బెల్లం టీ తాగడం వల్ల శరీరంలోని మలినాలు తొలగిపోతాయి. బెల్లం లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడానికి సహాయపడతాయి. వర్షాకాలంలో చలిగా అనిపిస్తే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడానికి బెల్లం టీ తాగవచ్చు. ప్రస్తుతం వర్షాకాలం నడుస్తోంది. వర్షాలు పడటంతో కొత్త నీరు వచ్చి చేరుతుంది. దీంతో పాటుగా ఈగలు, దోమల బెడదతో సీజనల్ వ్యాధులు కూడా విజృంభిస్తుంటాయి. అందుకే వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవటం చాలా ముఖ్యం. వర్షాకాలంలో చాయ్, కాఫీలు, సూప్‌లు వంటివి ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. అయితే, కాఫీ, టీ స్థానంలో బెల్లం టీని ట్రై చేయండి. ఇది రోగనిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడుతుంది. బెల్లం టీని తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి మేలు చేస్తాయి.బెల్లం, అల్లం కలిపిన టీ ఆరోగ్యానికి మంచిది. బెల్లం టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. ప్రతిరోజూ ఒకటి లేదా రెండుసార్లు బెల్లం టీ తాగడం వల్ల శరీరంలోని మలినాలు తొలగిపోతాయి.

బెల్లం లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడానికి సహాయపడతాయి. వర్షాకాలంలో చలిగా అనిపిస్తే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడానికి బెల్లం టీ తాగవచ్చు. బెల్లం వేడిని ఉత్పత్తి చేస్తుందని, శరీరాన్ని వెచ్చగా ఉంచుతుందని నమ్ముతారు. బెల్లం టీలో కడుపు సమస్యను తగ్గించే శక్తి ఉంటుంది. దీంతో పాటు జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

# ఖర్జూరాలను ఇలా నానబెట్టి తింటే..

## – బంపర్ బెనిఫిట్స్..!

పాలలో నానబెట్టిన ఖర్జూరాన్ని తినడం వల్ల చర్మ సమస్యలు తొలగిపోతాయి. ముఖం మెరుస్తుంది. పాలలో నానబెట్టిన ఖర్జూరం తినటం వల్ల పొటాషియం అధికంగా లభిస్తుంది. దీని రక్తపోటును నియంత్రించవచ్చు. దీనితో పాటు, పెరిగిన కొలెస్ట్రాల్ నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పోషకాలు అధికంగా ఉండే ఖర్జూరాన్ని పాలతో కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చు. ఖర్జూరాలు అనేక పోషకాలను కలిగి ఉన్న డ్రై ఫ్రూట్స్. అవి చూడటానికి చిన్నగా కనిపించినప్పటికీ, వాటిని తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు అంటున్నారు వైద్య ఆరోగ్య నిపుణులు. ఖర్జూరలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ డీ1, డీ 2, డీ3, డీ5 వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వివిధ రకాల అమైనో ఆమ్లాలతో పాటు సెలీనియం, మాంగనీస్, కాపర్, మెగ్నీషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఖర్జూరాలను కొందరు నీళ్లలో నానబెట్టి తింటారు. మరికొందరు పాలలో నానబెట్టి తింటూ ఉంటారు. అయితే, ఎలా తినడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది? నీటికి బదులుగా పాలలో నానబెట్టిన ఖర్జూరాలు తినడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి12 మరియు అనేక ఇతర ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఖర్జూరంలో ఫైబర్, విటమిన్లు, సహజ చక్కెర, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే అనేక ఇతర ఖనిజాలు ఉంటాయి. ఖర్జూరాన్ని పాలలో నానబెట్టి తినేటప్పుడు, దాని పోషకాలు పాలలో కలిసిపోతాయి. దాని ప్రయోజనాలు పెరుగుతాయని చెబుతున్నారు. పాలలో నానబెట్టిన ఖర్జూరాన్ని తినడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇది పిల్లలు, వృద్ధులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.



పాలలో నానబెట్టిన జీర్ణ ఫైబర్ అధికంగా ఉండే ఖర్జూరాన్ని తినడం వల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పనిచేస్తుంది. దీని వినియోగం మలబద్ధకం, అజీర్ణం, జీర్ణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఖర్జూరాలలో మంచి మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. పాలలో నానబెట్టి తాగడం వల్ల అలసట, బలహీనత నుండి ఉపశమనం లభిస్తుంది. కేలరీలు, పోషకాలు అధికంగా ఉండే పాలు, ఖర్జూరాలు తీసుకోవడం వల్ల బరువు పెరిగేందుకు దోహదం చేస్తుంది. తక్కువ బరువు ఉండి బరువు పెరగాలనుకునే వారు పాలలో నానబెట్టిన ఖర్జూరాలు తినవచ్చు అంటున్నారు నిపుణులు. పాలు, ఖర్జూరం రెండింటిలోనూ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పాలలో నానబెట్టిన ఖర్జూరాన్ని తినడం వల్ల చర్మ సమస్యలు తొలగిపోతాయి. ముఖం మెరుస్తుంది. పాలలో నానబెట్టిన ఖర్జూరం తినటం వల్ల పొటాషియం అధికంగా లభిస్తుంది. దీని రక్తపోటును నియంత్రించవచ్చు. దీనితో పాటు, పెరిగిన కొలెస్ట్రాల్ నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పోషకాలు అధికంగా ఉండే ఖర్జూరాన్ని పాలతో కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించవచ్చు.

# ఆరోగ్య సిరి ఉసిరి..

## వీళ్లకు మాత్రం వేరీ డేంజర్ గురూ..!



ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఉసిరి తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సర్జరీ చేయించుకోవాలని అనుకున్న వారు కనీసం 2 వారాల పాటు ఉసిరిని తినకూడదు. మధుమేహం ఉన్నవారు ఉసిరి తినాలనుకుంటే వైద్యులను సంప్రదించిన తర్వాతే తినాలి. టైప్-1, టైప్-2 దయాబెటిస్ ఉన్నవారికి ఉసిరి మంచిదని భావించినప్పటికీ, రక్తంలో చక్కెర తక్కువగా ఉన్నవారికి మంచిది కాదు. ఉసిరి ఎంతో ఆరోగ్యకరమైనది. అయినప్పటికీ కొన్ని సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకోవడం వల్ల ఇబ్బందులు రావొచ్చు. ఎసిడిటీ సమస్యలతో బాధపడుతున్న వారు ఉసిరిని తీసుకుంటే.. మరింత తీవ్రతరమవుతుంది. ఉసిరిలో అధిక మొత్తంలో టానిన్లు ఉంటాయి. ఇవి ప్రేగులపై ప్రభావాన్ని చూపుతాయి. కొన్నిసార్లు మలబద్ధకానికి దారితీస్తాయి. ఉసిరిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తాయి. కానీ ఎక్కువగా తీసుకుంటే, అది కడుపు సమస్యలు, విరేచనాలు, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఉసిరి మూత్రవిసర్జన లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది కొన్ని సందర్భాల్లో నిర్జలీకరణ, బరువు తగ్గడానికి కూడా దారితీస్తుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఉసిరి తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సర్జరీ చేయించుకోవాలని అనుకున్న వారు కనీసం 2 వారాల పాటు ఉసిరిని తినకూడదు. మధుమేహం ఉన్నవారు ఉసిరి తినాలనుకుంటే వైద్యులను సంప్రదించిన తర్వాతే తినాలి. టైప్-1, టైప్-2 దయాబెటిస్ ఉన్నవారికి ఉసిరి మంచిదని భావించినప్పటికీ, రక్తంలో చక్కెర తక్కువగా ఉన్నవారికి మంచిది కాదు.

# టమాటా మీరు తింటున్నారా..

టమోటా.. ప్రతి ఇంట్లో ఈ కూరగాయ లేకుండా వంట సాధ్యం కాదు. దీనిని ప్రతి వంటకంలో ఉపయోగిస్తారు. టమాటా వంటకాల రుచిని పెంచుతుంది. అంతే కాదు ఇది ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. టమోటా.. ఈ పేరు వినని వారు దాదాపు ఉండరు. టమోటా సోలనేసి కుటుంబానికి చెందిన కూరగాయ మొక్క. ప్రతి భారతీయ ఇంట్లో ఈ కూరగాయ లేకుండా వంట సాధ్యం కాదు. దీనిని ప్రతి వంటకంలో ఉపయోగిస్తారు. టమాటా వంటకాల రుచిని పెంచుతుంది. అంతే కాదు ఇది ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. టమోటాలలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు గుండెకు హాని కలిగించే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. టమోటాలలో ఉండే పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. టమోటాలలో విటమిన్ ఎ తో పాటు లుటిన్, బీటా-కెరోటిన్, జియాక్సంతిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి. వయస్సు సంబంధిత మాక్యులర్ క్షీణత నుంచి రక్షించడంలో సహాయపడతాయి. డిజిటల్ పరికరాలు విడుదల చేసే నీలి కాంతి నుంచి కళ్ళను రక్షించడంలో కూడా ఇవి సహాయపడతాయి. టమోటాలలో లభించే లైకోపీన్ క్యాన్సర్ నివారణకు కూడా సహాయపడుతుంది. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్రోస్టేట్, ఊపిరితిత్తులు, కడుపు, కొలొరెక్టల్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది ప్రభావవంతంగా పనిచేస్తుందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. టమోటాలలో విటమిన్ సి



పుష్కలంగా ఉంటుంది. దీనితోపాటు వీటిల్లోని లైకోపీన్ చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ రెండు అంశాలు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఫలితంగా ఆరోగ్యకరమైన చర్మం మీసొంతం అవుతుంది. అంతే కాదు, సూర్యకాంతి వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షించడంలో, చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి. టమోటాలలో విటమిన్ సి తో పాటు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. టమోటాలలో విటమిన్ కె, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి, శరీరానికి తక్షణ శక్తిని అందించడానికి సహాయపడతాయి. ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అంతే కాదు టమోటాలలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఫలితంగా ఇది అతిగా తినడం ధోరణిని తగ్గిస్తుంది.

# ఉదయాన్నే ఖాళీకడుపుతో మునగాకు నీరు తాగితే..!



తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ ను నియంత్రిస్తుందిఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది, డయాబెటిక్ రోగులకు మరియు ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. నిర్విషీకరణ, ఎనర్జీ బూస్టేచురల్ డిటాక్సిఫైయింగ్ గుణాలు కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సహాయపడతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి.మునగాకు దాని సూక్ష్మపోషకాల కారణంగా ఆహారంగా, ఔషధంగా రెండు రకాలుగా పురాతన కాలం నుండి వినియోగంలో ఉంటూ వస్తోంది. పరగడుపున తీసుకుంటే శరీరంలోని వివిధ వ్యాధులు, పోషక లోపాలను తొలగించడానికి మునగాకు నీరు ఉపయోగపడుతుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.మునగాకులో అవసరమైన విటమిన్లు (ఎ, సి, ఇ), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, ఇనుము) యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. నొప్పి నివారణదీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి. ఇది ఎముక సాంద్రత మరియు బోలు ఎముకల వ్యాధి నివారణకు ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. మెటబాలిజం బూస్ట్, బరువు తగ్గడంమునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ ను నియంత్రిస్తుందిఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది, డయాబెటిక్ రోగులకు మరియు ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. నిర్విషీకరణ, ఎనర్జీ బూస్టేచురల్ డిటాక్సిఫైయింగ్ గుణాలు కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సహాయపడతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి. చర్మ ఆరోగ్యం, రక్తహీనత చికిత్సవిటమిన్ ఇ, ఇనుము సమృద్ధిగా ఉన్న మునగాకు ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఐరన్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా రక్తహీనత చికిత్సకు సహాయపడుతుంది.

# చక్కగా కొవ్వును కరిగించే చెక్క..!

అంతేకాకుండా, దాల్చిన చెక్క నీటితో ఇపీరియడ్స్ పెయిన్ సమస్యను దూరం చేసుకోవడానికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. ఇది చర్మానికి మెరుపును తెస్తుంది. జుట్టు మూలాలను బలపరుస్తుంది. దాల్చిన చెక్క నీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని డీటాక్స్ చేసి మొటిమల నుంచి రక్షిస్తాయి. దాల్చిన చెక్కను తింటుంటే కేశాలు పొడవుగానూ, మందంగానూ పెరుగుతాయి. మన భారతీయ మసాలా రుచులను సుసంపన్నం చేస్తున్న సుగంధ ద్రవ్యం దాల్చిన చెక్క. ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ దాల్చిన చెక్కను వాడుతున్నారు. దాల్చిన చెక్కలోని ఔషధ గుణాలు అనేక రోగాలకు చెక్ పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ వ్యాధిగ్రస్థులకు బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను అదుపులో ఉంచే గొప్ప గుణం ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మధుమేహం నియంత్రణలో దాల్చిన చెక్క ఉపయోగం అంతాఇంతాకాదు. దాల్చిన చెక్కలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ కె, యాంటీ బాక్టీరియల్-యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు సమృద్ధిగా ఉన్నాయి. దాల్చన చెక్కతో తయారు చేసిన నీటిని తీసుకోవటం వల్ల ఈ లాభాలు రెట్టింపు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క నీటిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఈ నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. దాల్చిన చెక్కలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పేగులను ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. దీని వినియోగం కడుపులో గ్యాస్, అజీర్ణం, ఉబ్బరం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే జీర్ణ వ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. దాల్చిన చెక్క నీటిలో ఉండే పాలీఫెనాల్స్, ఇతర యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీని



వినియోగం జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. దాల్చిన చెక్కలో థర్మోజెనిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీర వేడిని పెంచడం ద్వారా కొవ్వును కాల్చడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క నీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది. అంతేకాకుండా, దాల్చిన చెక్క నీటితో ఇపీరియడ్స్ పెయిన్ సమస్యను దూరం చేసుకోవడానికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. ఇది చర్మానికి మెరుపును తెస్తుంది. జుట్టు మూలాలను బలపరుస్తుంది. దాల్చిన చెక్క నీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని డీటాక్స్ చేసి మొటిమల నుంచి రక్షిస్తాయి.

# కాప్రాలో అక్రమ నిర్మాణాల జోరు

- జమ్మిగడ్డ నాలా సమీపంలో నిబంధనలకు పాతర
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- డిప్యూటీ కమిషనర్ జగన్ చర్యలు తీసుకోరా అంటున్న ప్రజలు







**కాప్రా(ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా, అడ్డూ అదుపూ లేకుండా కొనసాగుతున్నాయి. నిబంధనలను బేఖాతరు చేస్తూ కొందరు అక్రమార్కులు చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కాప్రా, ఏఎస్ రావునగర్, చర్లపల్లి, మీర్పేట్ హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్ డివిజన్ల పరిధిలో అక్రమ అంతస్తులు, అనుమతి లేని నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు, యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.జమ్మిగడ్డ నాలా సమీపంలో నిబంధనలను ఉల్లంఘించి ఓ భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా అదనపు అంతస్తు నిర్మిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఈ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదులు అందినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇది వారి పనితీరుకు అద్దం పడుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. పద్మశాలి టౌన్‌షిప్‌లో అయితే నిబంధనలు అనేవి మచ్చుకైనా కనిపించడం లేదని, ఇష్టారాజ్యంగా నిర్మాణాలు జరుగుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఇక్కడ కొంతమంది షాడో లు అక్రమ నిర్మాణాలను అధికారులకు డబ్బులు ఇచ్చి యదేచ్ఛగా చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నైస్ గాచక్రం తిప్పుతున్న ప్లానర్..

అక్రమ నిర్మాణాల వెనుక ఓ ప్లానర్ నైస్ గా చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సర్కిల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఇతని హవా కొనసాగుతోంది. అధికారులను మచ్చిక చేసుకోవడంలో దిట్ట అయిన సదరు ప్లానర్, ప్రధాన రహదారి పక్కనే సెల్లార్ నిర్మాణాలు, పెంట్‌హౌస్‌ల పేరిట అదనపు అంతస్తుల నిర్మాణాలను నైస్‌గా పూర్తి చేస్తున్నారనే విమర్శలున్నాయి. జమ్మిగడ్డలోని ఓ ప్రైవేటు పాఠశాల వెనుక కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినా అధికారులు మౌనం వహించడం వెనుక మతలబు ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎఎస్ రావునగర్ ప్రధాన రహదారి పక్కనే సెల్లార్ నిర్మాణంతో చేపట్టే భవానికి ,పక్క ప్లానింగ్ తో నిర్మాణపనులను చేపడుతున్నారు.ఇంత యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా డిప్యూటీ కమిషనర్ జగన్, ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదని, అక్రమార్కులకు అండగా నిలుస్తున్న అధికారులు, సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం విస్మయాన్ని గురిచేస్తుందని డిసి జగన్ స్పందిస్తే అక్రమ నిర్మాణాలను సులువుగా కట్టడి చేయవచ్చని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు.

## డబ్బిల్ పూర్‌లో కాంగ్రెస్ నేతల శ్రమదానం

- రోడ్డుపై పడ్డ గుంతలను పుడుచుతున్న నేతలు
- అధికారులు, సిబ్బంది బాధ్యతలు మరిచారు, ప్రజలు సొంతంగా చేసుకుంటున్నారు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ స్టేషన్ నుండి గ్రామంలోని బస్ స్టాప్ వరకు వర్షానికి ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చివేశారు. రోడ్డుపై పడ్డ గోతుల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం యాదవ్, మునిగొండ శేఖర్ లు శ్రమదానం చేసి రోడ్డుపై పడ్డ గుంతల్లో మట్టి పోసి గుంతలను పూడ్చివేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత శ్రీశైలం మాట్లాడుతూ రోడ్డుపై పెద్ద గుంతలను మట్టితో పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. గత రెండు, మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు మధ్యలో పడ్డ గుంతల వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవడం గమనించి శ్రమదానం చేసి రోడ్డు పై పడ్డ గోతులను మట్టి పోసి సరిచేయడం జరిగిందని అన్నారు.

### కృష్ణాష్టమి వేడుకలకు ఇస్కాన్ స్కూల్ లో

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- చిన్నారుల ప్రతిభ మనుగూరి శ్లోక ప్రతిభను మెచ్చుకున్న సెంట్రల్ మినిస్టర్






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇస్కాన్ బేసిల్ వుడ్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలకు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సెంట్రల్ మినిస్టర్ కిషన్ రెడ్డి పాల్గొన్నారు. సృష్టి స్థితి కారుడైన శ్రీకృష్ణుడి జన్మ దినాన్ని "కృష్ణాష్టమి"గా వేడుక చేసుకుంటాం. శ్రావణ బహుళ అష్టమి రాత్రి రోహిణీ నక్షత్రంలో శ్రీకృష్ణుడు జన్మించాడు. కృష్ణాష్టమిని "గోకులాష్టమి", "అష్టమి రోహిణి", "శ్రీకృష్ణ జన్మాష్టమి", "శ్రీకృష్ణ జయంతి", "శ్రీ జయంతి", "సాతం ఆతం", "జన్మాష్టమి" – ఇలా రకరకాలుగా వ్యవహరిస్తారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులు కీర్తనలతో మంత్రముగ్దులను చేశారని తెలిపారు. ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి మనుగూరి శ్లోక, కృష్ణుని కీర్తనలతో పాటు భగవద్గీత అనర్గళంగాపఠనం చేస్తున్నందుకు పలువురు ప్రశంసలు పొందుతున్నారు.

### చిరంజీవి జన్మదినం సందర్భంగా

## మెగా రక్తదాన శిబిరం






**తార్నాక(ప్రశ్న న్యూస్)** సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా తార్నాక లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ చిరంజీవి యువత మరియు తార్నాక, లాలాపేట్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 50 మంది కి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బిఆర్ఎస్ నాయకుడు రామేశ్వర్ గౌడ్ హాజరై రక్త శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత నిర్వాహకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకతను, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా చేసిన సేవల గురించి గుర్తు చేసారు. చిరంజీవి జన్మదిన సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆగస్టు 15 నుండి 22 తారీకు వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేక్ ను కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్,రాంచరణ్ అభిమానులు పాల్గొన్నారు.

### సాకేత్ ప్రణామం సొసైటీ డైరెక్టర్స్‌గా

## ఫ్రెండ్స్ గ్రూప్ విజయం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి లోని గౌడవల్లి సాకేత్ ప్రణామం ఫ్లాట్ ఓనర్స్ సొసైటీ డైరెక్టర్ల ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఫలితాలను ఎన్నికల అధికారి మహ్మద్ తారిఖ్ హుస్సేన్ ప్రకటించారు. రాజీనామా చేసిన ముగ్గురు డైరెక్టర్ల స్థానాలలో నూతనంగా డాక్టర్ వల్లభేంద్రరెడ్డి , శ్రీరంగారావు ,శంకుల రాజకుమార్ గెలిచారని చెప్పారు. గెలిచిన అభ్యర్థులు పొందిన ఓట్లు వరుసగా శ్రీరంగారావుకు 84, ఎస్. రాజ్ కుమార్ కు 79, డాక్టర్ వల్లభేంద్రరెడ్డికి 83 ., కాగా ఓడిన అభ్యర్థి పి. వి. రమణికి 49 ఓట్లు వచ్చాయి అని ఎన్నికల అధికారి తెలిపారు. గెలిచిన అభ్యర్థులందరూ ఫ్రెండ్స్ అసోసియేషన్ కు చెందినవారని ఆ అసోసియేషన్ ట్రెజరర్ శ్రీరామ్మూర్తి నాయుడు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గం అధక్షులుగా సంకుల రాజ్ కుమార్ ఉపాధ్యక్షులుగా వై. వెంకటరత్నమ్మ , ప్రధాన కార్యదర్శిగా నిరంజనరావు , సహా కార్యదర్శిగా శకుంతలాదేవి , కోశాధికారిగా నాగినేని శ్రీరంగారావు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పూర్ణచంద్రశాస్త్రి, బద్రినాథ్ రావు ,శేషసాయి , ఇందిరాకుమారి , నరసింహమూర్తి , సజ్జా బాబు లను ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి తెలిపారు. అనంతరం జరిగిన సాకేత్ ప్రణామం విస్తృత సమావేశంలో నూతన కార్యవర్గ అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ అపార్ట్ మెంట్ నివాసితుల తక్షణ సమస్యలు మెయింటనెన్సు ఛార్జీల తగ్గింపు , బిల్డర్ నుంచి అసోసియేషన్ కి రావాల్సిన నిధులను వసూలు చేయడం, సీనియర్ సిటిజన్లకు పోషక విలువల ఆహారం అందించడం వంటి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో వరప్రసాదరావు, చంద్రశేఖర్ , సూర్యనారాయణరాజు , శోభన తదితరులు పాల్గొన్నారు.

## ప్రో కబడ్డీ జట్టులో ప్రశాంత్ ఎంపిక

### – యువతకు ఆదర్శం

- జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు : సోమినేని బాలు ప్రశంసలు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు చందనం ప్రశాంత్ "తెలంగాణ యువ ప్రో కబడ్డీ" జట్టులో స్థానం దక్కించుకోవడంతో గ్రామంలో ఆనందం నెలకొంది.గతంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి గ్రామానికి పేరు తెచ్చిన ప్రశాంత్, ఈసారి ఆగస్టు 24న ప్రారంభం కానున్న యువ ప్రో కబడ్డీ జట్టులో ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు సోమినేని బాలు ప్రశాంత్‌ను అభినందించి మాట్లాడుతూ %–% "ప్రశాంత్ లాంటి ప్రతిభావంతులైన క్రీడాకారులు మన గ్రామానికి గర్వకారణం,యువతకు ఆదర్శం అని,ఇలాంటి క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తే రాబోయే మున్ముందు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయాలను సాధించగలరని,ప్రశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, ప్రపంచ స్థాయిలో కబడ్డీ క్రీడా రంగంలో రాణించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## వినాయక చవితిని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### – ఏసిపి శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** రాబోవు వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా అందరూ సహకరించాలని సైబరాబాద్ కమిషనరేట్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శంకర్ రెడ్డి,మేడ్చల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ సూచించారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో వినాయక చవితి పీస్ కమిటీ సభ్యులు,ఏర్పాట్ల నిర్వాహకులు,పుర ప్రముఖులు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులతో ఏసిపి,సిఐ వేడుకలపై సమావేశం నిర్వహించారు.రాబోవు వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ముందస్తు జాగ్రత్తలపై సిఐ అధ్యక్షతన పీస్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ లు మాట్లాడుతూ శాంతి భద్రతల నడుమ వినాయక చవితిని చేసుకోవాలని సూచించారు.నిమజ్జనం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ఫైర్,విద్యుత్,ఆర్ అండ్ బి,త్రైత అధికారులు అందరూ సహకరించాలని కోరారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ వేడుకను చేసుకోవాలన్నారు.వేడుక సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు.విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని వారే పూర్తి బాధ్యత వహించే విధంగా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు యతీష్ చంద్ర,అనిత,ఏ ఎస్సైలు ఆనంద్,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),ఘనపురం మల్లేష్,శానాల విష్ణు చారి,మేడ్చల్ పట్టణ మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి మురళీ గుప్తా,సొంటి హరి కురుమ,చెర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,పాతూరి సుధాకర్ రెడ్డి,నర్సింగ్ రావు,వెంకటేష్,శంకర్,అరుణ్,సోను,వినాయక చవితి పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేజంగుల రాజ్ కలశ యాత్రకు ఘన స్వాగతం



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్న రేజంగుల రాజ్ కలశ యాత్ర శనివారం వేములవాడ నియోజకవర్గానికి చేరుకుంది. ఈ సందర్భంగా వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు మారవేని మహేష్ యాదవ్ ముఖ్య అతిథులు కన్వీనర్, మాజీ సైనికుల విభాగం జక్కుల శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు ఏ.టి. యాదవ్ లకు మండల యాదవ మహాసభ తరఫున ఘన స్వాగతం పలికారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల యాదవ మహాసభ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మీనాక్షి ఇంట్రెస్టింగ్ కామెంట్

**- ఉదయం ముద్దు పెట్టుకున్నట్టు, రాత్రి అక్కడ ఉన్నట్టు అనిపించింది..**

టాలీవుడ్‌లో స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయికల్లో మీనాక్షీ చౌదరీ పేరు ముందు వరుసలో ఉంది. అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ దక్షిణాది ఇండస్ట్రీలలో 'లక్కీ ఛార్మ్'గా మారిపోయింది. ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఐదేళ్లే అయినా, మీనాక్షీ చౌదరీ పేరు ఇప్పుడు టాప్ హీరోయిన్‌ల సరసన వినిపిస్తోంది. మొదట అక్కినేని సుశాంత్‌తో చేసిన 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత రవితేజతో కలిసి 'ఖిలాడీ' లో నటించింది. ఈ రెండు సినిమాలు కమర్షియల్‌గా ఫలించకపోయినా, ఆమె నటనకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది.అయితే ఆ తర్వాత చేసిన సినిమాలు ఆమెను అగ్రనాయికల సరసన నిలబెట్టాయి. లక్కీ భాస్కర్ సినిమాలో 'సుమతి' పాత్రలో నటించి మెప్పించింది. సినిమా భారీ హిట్ కాకపోయినా, మీనాక్షీకి మాత్రం అది మైలురాయి లాంటిది అని చెప్పాలి. ఆ తర్వాత గుంటూరు కారం, విజయ్ తలపతి నటించిన గోట్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో వరుసగా మూడు భారీ విజయాలు సాధించింది.లక్కీ భాస్కర్ ?100 కోట్లు రాబట్టగా, గోట్ 450 కోట్లు, సంక్రాంతికి వస్తున్నాం 300 కోట్లుకి పైగానే వసూళ్లు రాబట్టింది. మొత్తానికి మీనాక్షి నటించిన ఈ మూడు సినిమాలు దాదాపు 800 కోట్లకి పైగా కలెక్ట్ చేయడం విశేషం. ఇక మీనాక్షి ఇటీవల తన పేరులో చిన్న మార్పు చేసింది. ఇంగ్లీష్‌లో Meenakshi'గా ఉండే పేరులో, అదనంగా ఒక జోడించి Meenaakshiగా మార్చుకుంది. ఈ మార్పు వెనుక కారణం కెరీర్ లో ఎదగడం కోసమా లేకుంటే ఆధ్యాత్మిక విశ్వాసమా? లేక న్యూమరాలజీ ప్రభావమా అన్నది స్పష్టంగా తెలియదు. ఆ మధ్య వరసగా సినిమాలు చేసిన మీనాక్షి చౌదరి.. కొన్ని నెలలుగా సందడి చేయడం లేదు. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత ఈమె సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చినట్టు కనిపిస్తుంది. ప్రస్తుతం నాగ చైతన్య, కార్తిక్ దండు సినిమాతో పాటు.. అనగనగా ఒకరాజులో చిత్రంలో నటిస్తుంది మీనాక్షి. ఈ గ్యాప్‌లో సోషల్ మీడియాలో అదిరిపోయే హాట్ షో చేస్తూ నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. అయితే ఈ భామ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఉదయం సూర్యుడిని ముద్దు పెట్టుకున్నట్టు, సాయంత్రం నక్షత్రాల మధ్య ఉన్నట్టు అనిపించిందని మీనాక్షి కామెంట్ చేసింది.

## జోరు పెంచిన బాలయ్య..

**ఆ రెండు చిత్రాలని సమాంతరంగా పూర్తి చేయనున్నాడా?**



నందమూరి బాలయ్య రూటే సపరేటు. ఒకవైపు రాజకీయాలలో బిజీగా ఉన్నప్పటికీ, మరోవైపు సినిమాలతోను ప్రేక్షకులని అలరిస్తూ ఉన్నారు. నందమూరి బాలకృష్ణ- బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో సెన్సేషనల్ హిట్‌గా నిలిచిన 'అఖండ' కి కొనసాగింపుగా వస్తున్న 'అఖండ తాండవం' మూవీ చివరి దశకు చేరుకుంది. తొలి భాగం కలెక్షన్ల పరంగా ఎంత హవా చూపించిందో, ఈ సీక్వెల్ దాన్ని మించి ఉంటుందని అంటున్నారు. కథ, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుతో బోయపాటి -బాలయ్య కాంబో మరో బ్లాక్ బస్టర్‌ని తమ ఖాతాలో వేసుకోవడం ఖాయం అంటున్నారు. ఇక 'అఖండ తాండవం' పూర్తి చేసిన వెంటనే బాలయ్య 'జైలర్' సీక్వెల్ సెట్స్ పైకి అడుగుపెట్టనున్నారు.సూపర్‌స్టార్ రజనీకాంత్ జైలర్ సీక్వెల్‌లో, బాలయ్యకు ఒక పవర్‌ఫుల్ రోల్ ఆఫర్ చేస్తున్నారన్న వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే 'కూలీ' సినిమాలో నాగార్జునతో స్క్రీన్ షేర్ చేసుకున్న రజనీ, ఇప్పుడు బాలయ్యతో నటించనున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తుంది. జైలర్ సీక్వెల్ పూర్తైన తర్వాత బాలయ్య .. క్రిష్ జాగర్లమూడి, గోపి చంద్ మలినేనితో సినిమాలు చేయనున్నారు. ఈ రెండు సినిమాలని సమాంతరంగా పూర్తి చేయనున్నారని అంటున్నారు. గోపిచంద్ – బాలయ్య కాంబినేషన్‌లో వచ్చిన 'వీరసింహారెడ్డి' హిట్ తర్వాత మళ్లీ కలసి పని చేయడం ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్‌గా మారనుంది. ఇండస్ట్రీలో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం గోపీచంద్, బాలయ్య కోసం ఒక వినూత్నమైన ఎపిక్ స్టోరీ రెడీ చేస్తున్నాడట. ఇది చరిత్రను మరియు వర్తమానాన్ని మిళితం చేసిన కథ కావడం విశేషం. యాక్షన్, ఎమోషన్, స్కేల్ పరంగా భారీగా మలచబోతున్న ఈ సినిమా పైన భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ చారిత్రక నేపథ్యంతో ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దాంతో బాలయ్య అభిమానులు 'గౌతమిపుత్ర శాతకర్ణి' ని గుర్తు చేసుకుంటున్నారు. భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, పీరియాడిక్ విజువల్స్‌తో ఈ సినిమా ప్రేక్షకులను కొత్త ప్రయాణంలోకి తీసుకెళ్లనుంది. మరోవైపు క్రిష్ చిత్రం ఆదిత్య ఆదిత్య 369కి కొనసాగింపుగా ఉంటుందని సమాచారం. వీటిపై త్వరలోనే క్లారిటీ రానుంది.

## నాకు జరిగిన అన్యాయాలను త్వరలోనే వెల్లడిస్తా

**ఆరోజు పెద్ద యుద్ధమే జరుగుతుంది: ఉదయభాను**



ఒకప్పుడు బుల్లితెరపై యాంకర్ గా ఒక వెలుగు వెలిగిన ఉదయభాను ఆ తర్వాత కాస్త నెమ్మదించారు. పెళ్లి చేసుకుని, పిల్లలకు జన్మనిచ్చిన ఉదయభాను చాలా కాలంపాటు కుటుంబానికే అంకితమయ్యారు. ఇప్పుడు తాజాగా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. తాజాగా ఓ ప్రమోషన్స్ ఈవెంట్, మరో ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఆమె మాట్లాడుతూ... ఇండస్ట్రీలో యాంకర్ లకు ఎదురవుతున్న అసమానతలపై గళమెత్తారు. ఇండస్ట్రీలోని కొన్ని గ్రూపులు యాంకరింగ్ ను సిండికేట్ గా మార్చేశాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆమె చేసిన వ్యాఖ్యలపై కొందరు విమర్శలు కూడా గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉదయభాను మాట్లాడుతూ... ఈ రంగంలో తనకు ఎదురైన అనుభవాలే తనను అలా మాట్లాడేలా చేశాయని చెప్పారు. ఎన్నోసార్లు ఈవెంట్ కు రెడీ అయి వెళ్లిన తర్వాత... ఆ ఛాన్స్ మరొకరికి వెళ్లిందని తెలిసి వెనక్కి వచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఆమె తెలిపారు. కొన్ని ఛానల్స్ తన డేట్స్ తీసుకుని... ఆ తర్వాత తనకు సమాచారం కూడా ఇవ్వకుండానే ప్రాజెక్ట్ నుంచి తీసేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. 'హయ్యెస్ట్ పెయిడ్ యాంకర్' అంటూ తనకు ట్యాగ్ వేసినప్పటికీ... వాస్తవ పరిస్థితి వేరని ఆమె అన్నారు. తనకు ఇచ్చిన చెక్కులు ఎన్ని బౌన్స్ అయ్యాయో తమ ఇంటికి వచ్చి చూస్తే తెలుస్తుందని ఉదయభాను తెలిపారు. తాను ఎప్పుడూ సెలెక్టివ్ గా ఉంటానని చెప్పారు.

చిన్న ఇంటర్వ్యూలు చేస్తే చిన్న యాంకర్ల భవిష్యత్తు దెబ్బతీసినట్టు అవుతుందనే భావనతో చిన్న ఇంటర్వ్యూలు ఒప్పుకునేదాన్ని కాదని తెలిపారు. త్వరలోనే అన్ని విషయాలను బహిర్గతం చేస్తానని... ఆ రోజు వచ్చినప్పుడు పెద్ద యుద్ధాలే జరుగుతాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో తనకు జరిగిన అన్యాయాలను బహిరంగంగా చెపుతానని... ఆరోజు పెద్ద రచ్చ జరుగుతుందని చెప్పారు. తాను ఎవరినో కించపరచడానికి మాట్లాడటం లేదని... వచ్చే తరం వారికి కొద్దిపాటి అవగాహన కల్పించేందుకే మాట్లాడుతున్నానని అన్నారు. తన అభిప్రాయాలలో ఉండే ఫిలాసఫీ కెరీర్ నేర్పిన జీవిత పాఠాల వల్ల వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఒక పుస్తకాన్ని రాస్తున్నానని చెప్పారు.

## మెరుపుల డ్రెస్‌లో ప్రియాంక మోహన్..

**- కన్మణి కిర్రాక్ లుక్స్**



నాని గ్యాంగ్ లీడర్ సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది ప్రియాంక మోహన్. తొలి సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల మనసులో మంచి స్థానం సంపాదించుకుంది. ఆ తర్వాత తెలుగులో శ్రీకారం సినిమా చేసింది. కానీ ఈ మూవీ ఫ్లాప్ అవ్వడంతో ప్రియాంకకి తెలుగులో అవకాశాలు దక్కలేదు. కానీ అటు తమిళ్‌లో మాత్రం ప్రియాంక వరుస చిత్రాలు చేసి స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక గతేడాది మళ్లీ సరిపోదా శనివారం చిత్రంతో తెలుగులోకి వచ్చి సూపర్ హిట్ అందుకుంది.

## న్యూయార్క్ ఇండియా డే పరేడ్‌లో విజయ్ దేవరకొండ..



అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్‌లో యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఇండియా డే పరేడ్ ప్రతియేట జరుగుతుందన్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జరిగిన వేడుకలకు విజయ్ ముఖ్య అతిథిగా వచ్చాడు. బ్లాక్ కలర్ డ్రెస్‌లో పరేడ్‌లో పాల్గొన్న విజయ్ అభిమానులను పలకరిస్తూ అభివాదం చేశారు. అనంతరం టైమ్స్ స్క్వేర్‌లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విజయ్ హాజరయ్యారు. నారింజ రంగు కుర్తా, తెలుపు పైజామా ధరించి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ%ూ% ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన ప్రదేశంలో మన జాతీయ జెండా రెపరెపలాడటం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని అన్నారు. అలాగే, దేశానికి దూరంగా ఉన్నప్పటికీ దేశ గొప్పతనాన్ని కాపాడుతున్న ప్రవాస భారతీయుల స్ఫూర్తిని కొనియాడారు. ఇక సినిమాల విషయానికొస్తే%ూ% ఇటీవల గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వచ్చిన 'కింగ్‌డమ్' చిత్రంతో విజయ్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్నాడు.

## రోజుకు 2 గంటల నిద్ర, ఒకవైపు జాబ్, మరోవైపు సినిమాలు



సినీ హీరోలంటే అందరూ ఏదో ఊహించేసుకుంటారు. ఖరీదైన కార్లు, విలాసవంతమైన జీవితం, కోట్ల రూపాయల పారితోషికం అందుకుంటూ ఫుల్ హ్యాపీగా ఉంటారని అనుకుంటారు. కానీ ప్రతి ఒక్కరు మొదటి సినిమాతోనే స్టార్ హీరోలు కాలేరు. కొంతమందికి కెరీర్ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతూ ఉంటాయి. నటుడు సత్యదేవ్ కూడా ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఇప్పుడు ఇండస్ట్రీలో మంచి నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ మధ్యే విజయ్ దేవరకొండ అన్న పాత్రతో 'కింగ్‌డమ్' చిత్రంలో మెప్పించిన సత్యదేవ్, "అరేబియా కడలి" వెబ్ సిరీస్‌తోనూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన సత్యదేవ్ ఒకపక్క ఉద్యోగం చేసుకుంటూనే మరోపక్క ప్రొఫైల్ పట్టుకుని సినిమా ఆఫీసుల చుటూ తిరిగేవాడు.అలా వచ్చిన చిన్న చిన్న పాత్రలతో కెరీర్ స్టార్ట్ చేశాడు. పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో ఒక చిన్న పాత్ర కోసం సత్యదేవ్‌కి రోజుకు రూ.800 పారితోషికం లభించింది. అప్పుడు సినిమాల్లో వచ్చిన డబ్బులు సరిపోక, ఉద్యోగం మానలేదు. చిన్న చిన్న పాత్రలు చేస్తుంటూ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన జ్యోతిలక్ష్మి సినిమాతో పూర్తి స్థాయి హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. కానీ సినిమా పూర్తిచేసేంతవరకూ కూడా తన సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని విడిచిపెట్టలేదు. రోజూ పగలంతా షూటింగ్ నైట్ షిఫ్ట్ లో జాబ్ రోజుకి రెండుగంటలు మాత్రమే నిద్ర పోయేవాడు. అలా ఆ సినిమాను పూర్తి చేశాడట సత్యదేవ్.'జ్యోతిలక్ష్మి' తర్వాత పేరొచ్చినా డబ్బులు మాత్రం రాలేదు. తక్కువ పారితోషికంతోనూ మన ఊరి రామాయణం, ఘాజి, బ్లఫ్ మాస్టర్ (దీనికి పారితోషికం తీసుకోలేదు) లాంటి చిత్రాల్లో నటిస్తూ, మరోపక్క జాబ్ కొనసాగించాడు. చివరకు అవకాశాలు పెరిగి, నటుడిగా నిలదొక్కుకున్నాకే ఉద్యోగం మానేసి ఫుల్ టైమ్ నటుడిగా మారాడు. ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య చిత్రంతో నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్, ఇప్పుడు అదే దర్శకుడు వెంకటేష్ మహా తో మరోసారి జట్టుకట్టాడు. "రావ్ బహద్దూర్" అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో వయసు మీద పడిన జమీందార్ లుక్ లో కనిపించనున్నారు.ఇటీవల ఫస్ట్ లుక్ విడుదల కాగా, ఈ లుక్ చూసిన ప్రేక్షకులు ప్రశంసలు కురిపించారు

# గతం మరువు,భవిష్యత్తంతా అభివృద్ధి: ఎమ్మెల్యే శ్రీ గణేష్





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆరో వార్డులో ఆరవెల్లి ఎన్ క్లేవ్ లో "39"లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు సభ్యులు భానుక నర్మదా మల్లికార్జున్.ప్రతి ఏటా వర్షాకాలంలో ఎగువన కురుస్తున్న వర్షాలకు దిగువన ఉన్న కాలనీలు ముంపుకు గురౌతున్నాయి.అది గాక రెండేళ్ల క్రితం భారీ వర్షాలకు ఐదు ఆరు అడుగుల ఎత్తులో వర్షం నీరు ప్రవహిస్తుండడంతో బోర్డు అధికారులు పడవలతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన సంఘటనలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నాం.దీనికి తోడు కాలం చెల్లిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఉండడం సమస్యను మరింత జటిలం చేస్తుంది.అందుకనే స్థానిక సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే నేను ఉన్న లేకపోయినా అభివృద్ధి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా మిగిలిపోవాలనేదే నా ప్రయత్నం అన్నారు.అలాగేరాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం,అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తాం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ఓపెన్ నాలా పనుల ప్రారంభోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌పేర్కొన్నారు.నిన్న ఆదివారం ఉదయం 11:35 బోయిన్ పల్లి వార్డు 6 అరవెల్లి ఎన్క్లేవ్, రాయల్ ఎన్క్లేవ్ కాలనీలలో 39 లక్షల రూపాయలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ఓపెన్ నాలా పనుల ప్రారంభోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ తో పాటు కలిసి పాల్గొన్నారు. అనంతరం కాలనీల వాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించారు.వారితో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితమని,అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా సమకూరుతున్న 303 కోట్ల 62 లక్షల రూపాయలతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో గతంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగబోతుందని, అందర్నీ సమన్వయం చేసుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలోబోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్,స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభు కుమార్ గౌడ్,బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) ఇటీవల చికిత్స తీసుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న పడమట నర్సాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డిని ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, దారావత్ రాంబాబు, బాదావత్ హరీష్, మాలోతు నగేష్, అల్లడి నరసింహారావు, నున్న రంగారావు, చలమల నరసింహారావు, పార్టీ నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఇలాకాలో మహిళల నిరసన

- బురదరోడ్డుపై వరినాట్లు వేసిన పోచమ్మ వాడ మహిళలు.



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని చినుకు రాలితే బురద మయమై చిత్తడవుతున్న రోడ్లపై నడవాలంటే నరకం కన్పిస్తుందంటూ మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం పోచమ్మవాడ వాటర్ ట్యాంక్ సమీపంలోని వాడలోని బురదరోడ్డుపై వరినాట్లు వేశారు. మంత్రి నియోజకవర్గ కేంద్రమైన మంథనిలో మహిళలు నిరసన చేపట్టడం చర్చనీయాంశమైంది. మంత్రి శ్రీధర్‌బాబు సామాన్య ప్రజల కష్టాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మంథనిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని గొప్పలు చెప్తున్న మంత్రి కనీసం మట్టి రోడ్లు లేకుండా చర్యలు తీసుకోవడం లేదన్నారు. వర్షాలు కురిసి రోడ్లన్ని బురదమయమై నడవలేని పరిస్థితులు నెలకొన్నాయని వారు వాపోయారు. మంత్రి శ్రీధర్‌బాబు మా కష్టాలను పట్టించుకుని వెంటనే సీసీ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మహిళలు ప్రజలు డిమాండ్ చేశారు.

## తహశీల్దార్‌కు కాంగ్రెస్ నేత కోరెపు నరేష్ పరామర్శ



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల తహశీల్దార్ కాలే నారాయణ రెడ్డి కాలుకు ఇటీవల శస్త్రచికిత్స జరగడంతో ప్రస్తుతం ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోరెపు నరేష్ ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు

- విజయవంతంగా జరిగిన మున్సిపల్ కార్మికుల జిల్లా మహాసభలు.
- రాష్ట్ర కార్యదర్శి జనగామ రాజమల్లు




**మంథని ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాలుగవ మహాసభలు మంథనిలో ఘనంగా నిర్వహించారు పాత పెట్రోల్ బంక్ నుండి ఫ్రెండ్స్ క్లబ్ వరకు ర్యాలీ కోలాటాల ప్రదర్శన నిర్వహించారు రాష్ట్ర జిల్లా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జనగామ రాజమల్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల మహాసభలు మంథని పట్టణంలో ఒక పండుగలాగా కార్మికులు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతూ అనేక సమస్యలను పరిష్కరించుకున్నారని అన్నారు రాబోయే కాలంలో ఈ జిల్లాలో అన్ని మున్సిపాలిటీల కార్మికులు ఐక్యంగా నిలబడి తమ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ,యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, వెంకటస్వామి, సిఐటియు నాయకులు బూడిద గణేష్ మున్సిపల్ యూనియన్ నాయకులు చింతల గోవింద్, వడ్లకొండ రాజయ్య, ప్రజాసంఘాల నాయకులు ఆర్ల సందీప్, గోరెంకల సురేష్, మంథని లింగయ్య, బావు రవి, యూనియన్ నాయకులు గడిపెల్లి మల్లేష్, చిప్పకుర్తి చందు, సింగారం గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శనం

- పాపన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయం
- మండల ప్రజలకు పాపన్న జయంతి వేడుక శుభాకాంక్షలు
- బోయినిపల్లి మండల గౌడ సంఘం నాయకులు : ముద్దం రవీందర్ గౌడ్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం,ఈ మేరకు బీసీ వెల్ఫేర్ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని,నేటి సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మండల గౌడ సామాజికవర్గ ప్రజలకు బోయినిపల్లి మండల గౌడ సంఘం నాయకులు ముద్దం రవీందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "సర్దార్ పాపన్న సామాజిక న్యాయం కోసం, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహానుభావుడు.ఆయన చూపిన మార్గం నేటి తరాలకు ప్రేరణ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది అధికారికంగా జయంతిని నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం గౌడ సంఘానికి, బీసీ సమాజానికి గర్వకారణం" అని అన్నారు.ఈ నేపథ్యంలో ప్రజా ప్రభుత్వానికి యావత్ గౌడ సామాజికవర్గం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ముద్దం రవీందర్ గౌడ్ అన్నారు.

## యూరియా సరఫరాకు కృషి చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

- యూరియా కొరతపై రాజకీయం అవసరం లేదు
- బర్త్‌డే గిఫ్ట్‌గా యూరియా సంచి ఇవ్వడమనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- వేములవాడ ప్యాక్స్ పాలకవర్గం సభ్యులు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ ప్రాథమిక సహకార సంఘ పరిధిలో యూరియా కొరత ఉందని తెలియగానే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి ఉన్నతాధికారులను సంప్రదించి యూరియా సరఫరా చేయించారు. ఈ క్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-%"రైతుల కోసం ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తోంది. కానీ శాత్రాజుపల్లిలో ఓ రైతు జన్మదిన వేడుకలో యూరియా సంచి గిఫ్ట్‌గా ఇవ్వడం ప్రభుత్వాన్ని అపహాస్యం చేయడం వంటిదే. అందులో సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొనడం మరింత తప్పు" అని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు."రైతులకు అందుబాటులో యూరియా అందించాల్సిన బాధ్యత చైర్మన్‌ది. కానీ గిఫ్ట్ పేరుతో కొరత ఉన్నట్టు చూపించడం కరెక్ట్ కాదు. ఇప్పటికే చెక్కపల్లి,వట్టెంల గోదాముల్లో యూరియా బస్తాలు సరఫరా చేశాం. ఇంకా రైతుల అవసరానికి తగ్గట్టుగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో సరఫరా కొనసాగిస్తాం" అని ప్యాక్స్ సభ్యులు స్పష్టం చేశారు

## యూనివర్సల్ 369 అకాడమీ విద్యార్థుల ప్రతిభ



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 అకాడమీ విద్యార్థిని విద్యార్థులు పలు మెడల్స్ సాధించారు. అండర్ టెన్ ఇయర్స్ క్యాటగిరిలో ఆధ్యా గోల్డ్ మెడల్ పూజ సిల్వర్ మెడల్ హర్ష వైష్ణవ్ సిల్వర్ మెడల్ పండు సిల్వర్ మెడల్ అండర్ 14 ఇయర్స్ కేటగిరీలో లికిత గోల్డ్ మెడల్,దక్షప్రియ గోల్డ్ మెడల్ ప్రణవ్ గోల్డ్ మెడల్ యశ్వంత్ గోల్డ్ మెడల్ సాధించారు. టీం మేనేజర్ వీరభద్ర చీఫ్ కోచ్ జి సాయికుమార్ ఆధ్వర్యంలో వీరిని సన్మానించారు.

## వృద్ధాశ్రమంలో వసతుల కోసం ఆర్థికసాయం అందజేసిన ఎన్నారై బొల్లి కుమార్

- సామాజిక సేవలో భాగస్వామ్యులైన బొల్లి కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎన్నారై కుమార్
- యువ చైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకులు : శేఖర్ సేనాపతి



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్నారై (దుబాయ్ ఆద్నాబ్ కార్‌వాష్ అధినేత) బొల్లి కుమార్ వేములవాడ పట్టణం,చెక్కపల్లి రోడ్‌లో "యువచైతన్య దీపం ఫౌండేషన్" ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వృద్ధాశ్రమం కోసం రూ.15 వేలు విరాళాన్ని ఆదివారం అందించారు.ఈ సందర్భంగా యువ చైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి మాట్లాడుతూ బొల్లి కుమార్ అందించిన విరాళాన్ని ఆశ్రమంలో వృద్ధుల మంచాలు,నల్లాల ఫిట్టింగ్ వంటి అవసరాల కోసం వినియోగించనున్నామని,గత నాలుగు నెలల క్రితం ఆశ్రమాన్ని సందర్శించిన బొల్లి కుమార్ వృద్ధాశ్రమంలో సదుపాయాల అవసరాలు తెలుసుకొని ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ఆ మాట నిలబెట్టుకున్నారని,ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవల్లో భాగస్వామ్యులైన ఎన్నారై బొల్లి కుమార్ కు ఫౌండేషన్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శేఖర్ సేనాపతి అన్నారు.ఇంకా ఆశ్రమ అవసరాల కోసం ఆర్థిక సహాయం చేయదలచిన దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.దాతలు పూర్తి వివరాలకు 96665 81848 నెంబర్లో సంప్రదించాలని శేఖర్ సేనాపతి కోరారు.

## ములవాడ పట్టణంలో డీజేలపై కఠిన చర్యలు

- రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్ల వాడకం నిషేధం
- వేములవాడ పట్టణ సర్కిల్ ఇంస్పెక్టర్ : వీరప్రసాద్





**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం డీజే యజమానులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి డీజేలు, యాంప్లిఫైయర్ బాక్స్‌లు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవచ్చుని, అవి కూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినిపించుకోవాలని స్పష్టం చేశారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దాలను అస్సలు సహించబోమని, అలాంటి ఫిర్యాదులు డయల్ 100 ద్వారా వస్తే నిర్వాహకులు, డీజే యజమానులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ, శోభాయాత్రల్లో కానీ డీజేలు, పెద్ద సౌండ్ బాక్స్‌లు వాడటం పూర్తిగా నిషేధమని సీఐ వీరప్రసాద్ వెల్లడించారు.

# నెటిజన్లు జర భద్రం

## చెత్త కూరగాయలతో కమ్మటి రుచులు




బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్

చెత్త కుప్పలో పడేసిన పండ్లు తీసుకెళ్తున్న కర్రీ పాయింట్ నిర్వాహకుడు

- అధికారుల నిర్లక్ష్యం,ప్రజల పాలిట శాపం
- "3"తర్వాత చెత్త కుప్పలో కూరగాయలు
- ఎరుకుంటున్న ఫాస్ట్ ఫుడ్, భోజనం హెూటల్స్ కర్రీ పాయింట్లు కేంద్రాల నిర్వాహకులు
- బోయిన్ పల్లి మార్కెట్లో కానరాని సెక్యూరిటీ సిబ్బంది, వారి నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు గాల్లో.?
- గంజాయి,మందుబాబులు నిత్యం మార్కెట్లో కూరగాయలు సేకరణ, గేటు బయట తక్కువ ధరకు విక్రయాలు
- కుళ్లిన కూరగాయల మధ్యలో మంచివి గుర్తిస్తూ ఏరుకుంటూ ఫోటోలకు అడ్డంగా బుక్కయిన మేధావులు
- తక్కువ ధరతో కొనుగోలు, ఆరోగ్యం చెడి ఆస్పత్రి పాలౌతున్న ప్రజలు.?
- చెత్త కుప్పలో మనుషులు, జంతువులు మూత్ర విసర్జన చేసిన కూరగాయల సేకరణ ఆగడం లేదు

"మనం కర్రీ పాయింట్లు, హెూటల్ లలో తింటున్న ఆహారం మసాలా వాసన చూసి ఎంతో రుచికరమని భ్రమ పడుతున్నాము. కూరగాయల మార్కెట్లలో చెత్త కుప్పలో పడవేసిన కూరగాయలపై మనుషులు, కుక్కలు, ఇతర జంతువులు మలమూత్రాలు చేసిన వాటిని హెూటల్స్, కర్రీ పాయింట్ల నిర్వాహకులు తీసుకెళ్లి వండి ప్రజలకు వడ్డిస్తున్నారు. దానితోపాటు కొంతమంది వ్యాపారులు వాటినే తీసుకువచ్చి బయట అమ్ముతున్నారు. ఇప్పుడు మనం అవి తిని ఆనందిస్తున్నాము అనారోగ్యాల పాలవుతున్నాము"



చెత్త కుప్పలో పడేసిన కూరగాయలు ఏరుకుంటున్న కర్రీ పాయింట్ నిర్వాహకులు

చెత్త కుప్పలో పడేసిన కూరగాయలు తీసుకువచ్చి అమ్ముతున్న దృశ్యం

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ లో ఉన్న పేరు మోసిన మార్కెట్ లల్లో కూరగాయలు,పండ్లు,ఆకు కూరలు గంటల వ్యవధిలోన చెడిపోతున్నాయి.ఇక మార్కెట్లో ఎక్కడ చూసినా అక్కడే కూరగాయల వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి.

### ఆసియాలోనే పెద్ద మార్కెట్..

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్‌లో ప్రతి రోజూ ఇరవై ఐదు టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు! దీనిలో ముఖ్యంగా తొందరగా చెడి పోయ్యే కూరగాయలు అవి ఇవి అని నిర్ధరించలేము. అదిగాక గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను యుద్ధప్రాతిపదికన మార్కెట్ లోకి తరలిస్తున్నారు అన్నదాతలు. నూటికి డెబ్బై శాతం కూరగాయలు తడి తగులుతే "ఫంగస్" చోటు చేసుకుని మిగిలిన కూరగాయలు త్వరగా చెడిపోతాయి.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్‌లో రైతన్న పంట నిత్యం టన్నుల కొద్దీ కూరగాయలు చెత్త పాలు అవుతున్నట్లు సమాచారం. యార్డులో గజి బిజీ రోడ్లు, చెత్త చెదారం, కంపు కొడుతున్న పారే నీళ్ళు,ఉచ్చల కుండీల కాడ ముక్కు పుటాల్లు పగిలిపోయే దుర్వాసన.దినికి తోడు మార్కెట్ వచ్చే ఖరీదు దారులు,హమాలీలు, చాటగాండ్లు,గుమాస్తాలు తదితరులు బహిరంగ మూత్ర విసర్జన చేసి మరింత కంపును పెంచుతున్నారు.

### నెటిజన్లు జర భద్రం..

ప్రధాన నగరాల్లో,పట్టణాల్లో రెస్టారెంట్లు పుట్టగోడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.పలు రకాల రుచికరమైన వంటకాలు తయారంటూ ఆఫర్లు ఇస్తూ ఆహర ప్రియులను నట్టేట ముంచేస్తున్నారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు.

### ఆహార విక్రయాలకు అనుమతులు లేవి..

సికింద్రాబాద్,బోయిన్ పల్లి పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తస్మాత్ జాగ్రత్త! ప్రస్తుతం మార్కెట్లో ఆహార పదార్థాల వ్యాపారం ఊపుదంకుంటుంది.ఇదే అదునుగా భావిస్తున్న కొందరు కేటుగాళ్లు చెఫ్ లను పెట్టుకొని పలు రెస్టారెంట్లు, హెూటల్స్ వారు ప్రజా ఆరోగ్యన్ని దెబ్బ తీస్తున్నారు.ఆహార పదార్థాల విక్రయించే హెూటల్లు, రెస్టారెంట్లు పలు దుకాణాలు ఆహర భద్రత అధికారుల నుంచి పలు అనుమతులు పొందాలి,అయితే అనుమతులకు విరుద్ధంగా కొందరు ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని సంపాదనే ధ్యేయంగా నాణ్యత లేని పదార్థాలు అమ్ముతూ ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. నగరంలోకొన్నేళ్లుగా"ఫాస్ట్ఫుడ్"హెూటల్స్ "నిర్వాహకులు.ధర తక్కువ వస్తుందని బోయిన్ పల్లి మార్కెట్ లో పనికి రాని కూరగాయలను చెత్తలో వేస్తే వాటిని ఎంచక్కా ఏరుకుంటూ మంచివి సంచిలో వేసుకునే సమయంలో "ప్రజా ప్రశ్న న్యూస్ టైం"కి అడ్డంగా బుక్కయ్యారు.మరో వ్యక్తి నాభూతో నా భవిష్యత్ లో చోటు చేసుకునే సంఘటనలు లేవు, సార్ ఏకంగా ఫుడ్ కొడ్ రన్ చేస్తున్నాడు.మంచి చెడు తెలియక ఫుడ్ ప్రీపరేషన్ చేసే మాస్టర్ కి ఫోన్ చేసి చెత్తలో బొలడన్నీ కూరగాయలు ఉన్నాయి ఏ కూరగాయలు ఏరుకొని తీసుకుని రావాలని అడిగి తెలుసుకున్నారు.ఇంత పెద్ద జాదుగాళ్ల మధ్య మనం ఉన్నామంటే పరిస్థితి ఏ విధంగా నెలకొందో అర్థమవుతుంది.ఇప్పటికైనా నెటిజన్లు ఆహర పదార్థాల విషయంలో జాగ్రత్తలు వహించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ఆహార విక్రయా కేంద్రాలకు నిబంధనలు..

ఆహార పదార్థాలు అమ్మే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, భోజనం హెూటల్స్, దాబాలకు, కర్రీ పాయింట్లకు రిజిస్ట్రేషన్ తో పాటు ఆహార భద్రత అధికారి నుంచి లైసెన్స్ పొందాలి.సంబంధిత అధికారులు తనిఖీల్లో అహార విక్రయ కేంద్రాల్లో అనుమతులు లేకపోతే ముందుగా నోటిసులు జారీ చేయాలి.ఆ తర్వాత కూడా అదే పద్ధతిలో కొనసాగుతే కఠిన చర్యలతో పాటు కేంద్రాలను మూసివేసేస్తారు. కానీ అసలు సికింద్రాబాద్, బోయిన్ పల్లి పరిసర ప్రాంతాల్లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, భోజనం హెూటల్స్, కర్రీ పాయింట్లు కేంద్రాల్లో ఎలాంటి కాయ కూరగాయలతో ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారో ఈ మధ్య అధికారులు దాడులు నిర్వహించారా.? తనిఖీలు చేస్తే ఎన్ని విక్రయ కేంద్రాలను సీజ్ చేశారు.?అసలు ప్రస్తుతం జంటనగరాల్లో ఆహార పదార్థాలు తయారు చేసే విక్రయ కేంద్రాలను చూస్తే చావుకు దరిదాపుల్లో ఉన్నట్లు కంటికి కనపడుతుంది. ఇలాంటి విక్రయ కేంద్రాలను నిర్వాహకులు తీసుకువస్తున్న కాయ కూరగాయలు,చెత్త కుప్పలోవి అని తెలుస్తే భోజనం ప్రియులు అవాక్కైతారు.ఈ విషయంలో రెండు డిపార్ట్మెంట్ ల అలసత్వం కారణంగా నగర పౌరుల జీవితాలు తలకిందులైతాయి.ముఖ్యంగా ఆహార భద్రత అధికారులు, మార్కెట్ అధికారులు కలిసి బోయిన్ పల్లి మార్కెట్లో చెత్త కుప్పలో ఏరుకుంటున్న కూరగాయలను వారిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపితే కళ్లు బైర్లు కమ్మె విషయాలు వెలుగులోకి వస్తాయని మార్కెట్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అలాగే ఈ విషయం పై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు వివిధ రకాల రుగ్మతలతో మరణానికి చేరువైతరని నిపుణులు సూచిస్తున్నారు.

# విశాఖను ముంచెత్తిన వాన

## - జీవీఎంసీ హై అలర్ట్



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** సాగర నగరం విశాఖపట్నాన్ని ఆదివారం భారీ వర్షం ముంచెత్తింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వానకు నగరం అతలాకుతలమైంది. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విశాఖ నగరంలో 5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, గాజువాక, పెద్ద గంట్యాడలో 6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ముఖ్యంగా గాజువాకలోని డైరీ కాలనీ, హెచ్‌బీ కాలనీ, రిక్షా కాలనీ వంటి ప్రాంతాల్లో ఇళ్లలోకి సుమారు మూడు అడుగుల మేర వరద నీరు చేరింది. మరోవైపు, జ్ఞానాపురం, చిలకపేట, వన్ టౌన్ ఏరియాల్లో వరద ఉద్ధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. హనుమంతవాక, తాడిచెట్ల పాలెం వంటి కొండ ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో జీవీఎంసీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భారత వాతావరణ శాఖ మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు, ఉరుములు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించడంతో, కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అత్యవసర సహాయక చర్యల కోసం అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సహాయార్థం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. బాధితులు తమ సమస్యలను 1800 4250 0009 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కమిషనర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లను పునరావాస కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు వివరించారు. రాష్ట్రంలోని ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ కావడంతో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

# అలా చేస్తే బేరింగ్‌లు దెబ్బతింటాయి

## - కాళేశ్వరం మోటార్లను ఉద్దేశపూర్వకంగా పాడుచేస్తున్నారని ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాజెక్టులోని మోటార్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి, ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాళేశ్వరం పంపుహౌస్‌లలోని మోటార్లను రోజుకు రెండు నుంచి మూడుసార్లు అనవసరంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇలా తరచూ విద్యుత్ సరఫరాను నిలిపివేసి, తిరిగి ప్రారంభించడం వల్ల మోటార్లలోని కీలకమైన బేరింగ్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్లు పాడైపోయిన తర్వాత, దానిని సాకుగా చూపి తమను బద్నామ్ చేయాలన్నదే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) అధికారులు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారని హరీశ్ రావు గుర్తుచేశారు. మోటార్లను ఈ విధంగా ఆపరేట్ చేయడం సురక్షితం కాదని వారు స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం వారి సూచనలను పెడచెవిన పెడుతోందని ఆయన మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.

# వర్షాకాలం.... విద్యుత్ తో పైలం

## - ప్రకృతి వైపరీత్యాలు, పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలు
## - వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తప్పనిసరంటున్న అధికారులు
## - అనుక్షణం అప్రమత్తతే రక్ష

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** వానాకాలం వచ్చిందంటే విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. కరెంటు విషయంలో అదమరిస్తే ప్రాణాపాయం కొనితెచ్చుకున్నట్టే. వ్యవసాయదారులు విద్యుత్ బోరుబావులు, కాలువల వద్ద మోటర్లు ఏర్పాటు చేసి పంట సాగు చేస్తున్నారు. ఈ సమయంలో మోటార్ల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాద బారిన పడకుండా ఉండవచ్చు. ప్రైవేట్ వ్యక్తుల సహాయంతో వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫీజ్,లు లైన్ మార్పిడి వంటి మరమ్మతులను చేయకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సమయంలోనే ప్రమాదాలు చాలా జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. అదేవిధంగా రోడ్లపై ఉన్న కరెంటు స్తంభాలను ఎవరు తాకవద్దని వాటికి దూరంగా వెళ్లాలని కొన్ని కరెంటు స్తంభాలలో విద్యుత్ ప్రవహిస్తుంది దానితో పట్టుకుంటే ప్రాణాలు పోతాయని జాగ్రత్త పడాలి.

### విద్యుత్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రైతులు ప్రజలు తమ పంట పొలాల వద్ద విద్యుత్ తీగలు కిందకు వాలి ఉన్నా లూజ్ గా ఉన్న వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలి. పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఏబి స్విచ్ పూర్తిగా నిలిచిపోకపోతే విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉంది. ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేయవలసి వస్తే తప్పనిసరిగా విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించి వారితోనే మరమ్మతులు చేయించుకోవాలి. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా పాత భవంతులు, రేకుల షెడ్లలలో నివసించేవారు. ఇంట్లో విద్యుత్ తీగలతో జాగ్రత్త వహించాలి. విద్యుత్ మోటర్ల వద్ద విద్యుత్ సరఫరా లోపం ఉంటే ఎలక్ట్రీషియన్ తో సరి చేయించుకోవాలి. విద్యుత్ పై పరిజ్ఞానం లేకుండా సొంతంగా మోటార్లను ముట్టుకోవద్దు. విద్యుత్ స్తంభం నుంచి మోటారుకు కరెంటు నేరుగా సరఫరా కాకుండా మధ్యలో ఫీజు బాక్స్ స్టార్టర్ తప్పనిసరిగా ఉండాలి. విద్యుత్ సరఫరాలో లో– ఓల్టేజ్ దృష్టిలో ఉంచుకొని సరైన ఫీజు వేయాలి. మోటార్ వద్ద ఫీజులు ఇండికేటర్ బల్బులు స్టార్టర్ ను ఒక చెక్కపై బిగించుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇనుప డబ్బాలపై బిగించకూడదు. మోటార్ పనిచేయని సమయాల్లో చేతితో దాన్ని తాకకూడదు. టెస్టర్ను ఉపయోగించి మాత్రమే పరీక్షించాలి విద్యుత్ స్తంభాల నుంచి వ్యవసాయ మోటారుకు మధ్య ఎక్కువ దూరం ఉండకుండా చూసుకోవాలి. ఎక్కువ దూరం ఉంటే గాలులు వచ్చినప్పుడు వాటి మధ్య ఉండే సర్వీస్ వైరు వదులై మోటర్ మీద ప్రభావం చూపుతుంది.రైతులు ఉపయోగించే విద్యుత్ ఉపకరణాలను విద్యుత్ శాఖ నిబంధనల మేరకు వినియోగించుకోవాలి. తాత్కాలిక కనెక్షన్లతో మోటర్లు నడపకూడదు.

### చేయకూడని పనులు..

▶వర్షం పడుతుంటే విద్యుత్ స్తంభాలను తాకొద్దు ▶నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లొద్దు ▶ తడిచేతులతో, తడి బట్టలతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దు ▶ స్విచ్ బోర్డులు పిల్లలకు అందనంత ఎత్తులో ఉంచాలి
▶ స్తంభం, ట్రాన్స్ఫార్మర్, ఎర్త్ వైర్ల వద్ద మూత్ర విసర్జన చేయొద్దు
▶ భవన నిర్మాణ పనులు చేసేటప్పుడు విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి
▶కరెంటు సరఫరా లేదని.. నేరుగా విద్యుత్ మరమ్మతులు చేయరాదు

### ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే ఎక్స్ గ్రేషియా..

విద్యుత్ ప్రమాదాల వల్ల మరణిస్తే మనుషులకు రూ.5 లక్షలు, మూగజీవాలకు రూ.7 వేల నుంచి రూ.40 వేల వరకు ఎక్స్ గ్రేషియా అందజేస్తారు. దీని కోసం మృతుడి మరణ ధ్రువీకరణ పత్రం, ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్ట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ తో సంబంధిత సెక్షన్ ఏఈకి, సంబంధిత విద్యుత్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తులపై డీఈ (డివిజనల్ ఇంజినీర్)



ఆధ్వర్యంలో ప్రాథమిక విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588